బలగం TV
BALAGAM

నిజమే మా బలం..ప్రజలే మా బలగం

BALAGAM TV DIGTAL NEWS PAPER/ balagamtv100@gmail.com

హైదరాబాద్ శనివారం-17, అక్టోబర్ - 2026 | balagamtv100@gmail.com | పేజీలు-8

జర్నలిస్టులను నిర్బంధించిన ఢిల్లీ పోలీసులు



వివరాలు 2లో..

సహకార సంఘాల బలోపేతానికి కృషి



- సహకార సంఘాలకు వెంటనే ఎన్నికలు నిర్వహించాలి
- కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంతో సహకార రంగం దెబ్బతింటోందని సంఘాల అధ్యక్షుల ఆవేదన
- బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హామీ
- బీఆర్ఎస్ పాలనలో రూ.13 వేల కోట్ల నుంచి రూ.60 వేల కోట్లకు చేరిన సహకార బ్యాంకుల వ్యాపారం

హైదరాబాద్, అక్టోబర్ 16: తెలంగాణలో సహకార సంఘాల బలోపేతానికి బీఆర్ఎస్ పార్టీ తరఫున పూర్తి సహకారం అందిస్తామని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హామీ ఇచ్చారు. సహకార సంఘాలకు వెంటనే ఎన్నికలు నిర్వహించేలా మిగతా 3లో..

హైదరాబాద్‌లో కార్ల తయారీ
ప్లాంట్ పెట్టండి



- జహీరాబాద్‌లో రూ.8,528 కోట్లతో ఆ సంస్థ గ్లోబల్ ఆర్ అండ్ డీ కేంద్రం..
- త్వరలోనే భూమిపూజకు సిద్ధం
- త్వరగా అనుమతులు ఇవ్వాలని అధికారులకు సీఎం ఆదేశం

హైదరాబాద్, అక్టోబర్ 16:
రాజధాని హైదరాబాద్‌లో కార్ల తయారీ ప్లాంట్‌ను ఏర్పాటు చేయాలని.. హ్యుందాయ్ యాజమాన్యాన్ని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. జహీరా బాద్‌లో ఏర్పాటు చేయనున్న హ్యుందాయ్ గ్లోబల్ మిగతా 3లో..

ఢిల్లీలో హైటెన్షన్..



- సీజేపీ అధినేత అభిజీత్ దీపేక్ అరెస్ట్!
- వారం రోజుల్లో రెండోసారి పోలీసుల అదుపులోకి..
- ర్యాలీకి అనుమతి లేదంటూ నోటీసులు

న్యూఢిల్లీ, అక్టోబర్ 16:
కాక్రోచ్ జనతా పార్టీ తలపెట్టిన తిరంగా మార్చ్‌కు కొన్ని నిమిషాల ముందు ఆ పార్టీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీపేక్‌ను ఢిల్లీ పోలీసులు శుక్రవారం ఆయన నివాసంలోనే అదుపులోకి తీసుకున్నారు. వారం వ్యవధిలోనే సీజేపీ అధినేత అభిజీత్ దీపేక్‌ను పోలీసులు అదుపులోకి తీసుకోవడం ఇది రెండోసారి. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(సర్)లో అక్రమాలు జరిగాయంటూ సీఈసీ జ్ఞానేష్ కుమార్‌కు వ్యతిరేకంగా నిరసన తెలిపేందుకు గతంలో ఆయన ముంబై నుంచి ఢిల్లీకి విమానంలో చేరుకోగానే పోలీసులు తొలిసారి అదుపులోకి తీసుకున్న సంగతి తెలిసిందే. ఈ తిరంగా మార్చ్ చేపడుతుండటానికి మరో ముఖ్య కారణం అక్టోబర్ 13న జంతర్ మంతర్ వద్ద జరిగిన ఘటన. జంతర్ మంతర్‌ను నిరసన ప్రాంతంగా డీనోటిఫై చేసిన మరుసటి రోజే.. మిగతా 3లో..

కేరళ మాజీ సీఎం పినరయి విజయన్‌కు
ఈడీ సమన్లు



- మనీ లాండరింగ్ కేసులో అక్టోబర్ 23న విచారణ

వివరాలు 2లో..

ఇండియా బ్లాక్ నిరసనల్లో టీవీకే..

- త్వరలో పాల్గొననున్న విజయ్ పార్టీ
- వెల్లడించిన వీసీకే నేత తోల్ తిరుమావళవన్..
- జాతీయ స్థాయి ఆందోళనల్లోనూ భాగస్వామ్యం



న్యూఢిల్లీ, అక్టోబర్ 16: ఇండియా బ్లాక్ నిర్వహిస్తున్న జాతీయ స్థాయి నిరసనల్లో తమిళనాడుకు చెందిన నటుడు విజయ్ స్థాపించిన తమిళగ వెట్రి కళగం (టీవీకే) త్వరలో పాల్గొననుందని వీసీకే నేత తోల్ తిరుమా వళవన్ వెల్లడించారు. కేంద్ర ఎన్నికల సంఘం (సీఈసీ) ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలనే డిమాండ్‌తో ప్రతిపక్ష పార్టీలు చేపడుతున్న ఆందోళనల్లో టీవీకే కూడా భాగస్వామ్యం కానుందని ఆయన తెలిపారు. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని, ఎన్నికల సంఘం పనితీరుకు వ్యతిరేకంగా ఇండియా బ్లాక్ పార్టీలు కొద్ది రోజులుగా నిరసనలు చేపడుతున్నాయి. ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన ఎస్ఐఆర్ (ప్రత్యేక సమగ్ర సవరణ) అంశంపైనా ప్రతిపక్షాలు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నాయి. ఈ అంశాలపై టీవీకే కూడా పలు సందర్భాల్లో తన అభిప్రాయాలను వెల్లడించింది. అయితే, ఇప్పటివరకు జాతీయ స్థాయిలో ఇండియా బ్లాక్ చేపట్టిన ఆందోళనల్లో ఆ పార్టీ ప్రత్యక్షంగా పాల్గొనలేదు. ఈ విషయంపై వీసీకే నేత తోల్ తిరుమావళవన్ స్పందిస్తూ.. టీవీకే ఇప్పటికే ఇండియా కూటమిలో చేరిందని తెలిపారు. ఎన్నికల సంఘం, కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఇండియా బ్లాక్ చేపడుతున్న నిరసనల్లో ఆ పార్టీ కూడా పాల్గొంటుందని పేర్కొన్నారు. ఇటీవల తమిళనాడులో ఇండియా బ్లాక్ రాష్ట్ర విభాగం నిర్వహించిన నిరసనల్లో టీవీకే పాల్గొందని, త్వరలో జాతీయ స్థాయిలో జరిగే ఆందోళనల్లోనూ భాగస్వామ్యం అవుతుందని వివరించారు. తమిళనాడు రాజకీయాల్లో విజయ్ నేతృత్వంలోని టీవీకే కీలక పార్టీగా ఎదిగింది. రాష్ట్రంలో కాంగ్రెస్‌తో టీవీకే రాజకీయంగా కలిసి పనిచేస్తున్న నేపథ్యంలో మిగతా 3లో..

'మెడికవర్' ముఖ్యమంత్రి
కుటుంబీకులదే!

- 3 ఆధారాలు చూపిస్తా.. చర్చకు సిద్ధమా?
- సీఎం రేవంత్‌రెడ్డికి మన్నెక్రిశాంక్ సవాల్



హైదరాబాద్, అక్టోబర్ 16:
'మెడికవర్ దవాఖాన ముమ్మాటికీ మీ కుటుంబ సభ్యులదే. ఒకటి కాదు, మూడు ఆధారాలు చూపుతా. చర్చకు సిద్ధమా రేవంత్‌రెడ్డీ?' అని కార్పొరేషన్ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్ సవాల్ విసిరారు. ఈ మేరకు క్రిశాంక్ శుక్రవారం మీడియాకు ఓ వీడియోను విడుదల చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి సన్నిహితులకు చెందిన కంపెనీల షేర్ల వివరాలు వెల్లడించారు. రేవంత్‌రెడ్డి అక్క అల్లుడి సోదరుడు అన్నం శరత్‌రెడ్డికి మెడికవర్ దవాఖానలో 5,08,808 షేర్లు, గొగులూరి సత్యనారాయణరెడ్డికి (రేవంత్‌రెడ్డి అల్లుడు) చెందిన మ్యాక్స్ బియాన్ ఫార్మాలో 1,08,000 షేర్లు ఉన్నాయని చెప్పారు. బ్రహ్మానందరెడ్డికి మెడికవర్ దవాఖానలో 28,78,192 షేర్లు, కార్పొరేట్ స్కూల్ నిర్మిస్తున్న రేవంత్ కూతురు నైమిషారెడ్డికి మిగతా 3లో..

మేడిగడ్డ దగ్గర బాంబ్ పేలిన శబ్దం వచ్చింది..!



దీనిపై విచారణ జరపాలి : మాజీ ఈఎన్సీ మురళీధర్ రావు

వివరాలు 2లో..

ఎల్‌నినోపై రేవంత్ మాస్టర్ ప్లాన్..



- దసరా తర్వాత అఖిలపక్ష భేటీ, సాయం కోసం ఢిల్లీకి!

వివరాలు 4లో..

అభిజీత్ దీపేక్ నేహా బోరాను అరెస్ట్



- నిరసన ప్రదేశంలో కఠిన ఆంక్షలు

వివరాలు 2లో..

హైదరాబాద్‌లో అర్ధరాత్రి
నాకాబందీ..

అదుపులో 48 మంది: సీపీ సజ్జనార్



హైదరాబాద్, అక్టోబర్ 16:
నగరంలో గత అర్ధరాత్రి 'ఆపరేషన్ కవచ్' పేరిట పోలీసులు ప్రత్యేక నాకాబందీ నిర్వహించినట్లు పోలీస్ కమిషనర్ సీపీ సజ్జనార్ శుక్రవారం హైదరాబాద్‌లో తెలిపారు. దాదాపు 100కు పైగా బృందాలతో ప్రత్యేక నాకాబందీ నిర్వహించామని చెప్పారు. 3 వేల మంది పోలీసులతో విస్తృత తనిఖీలు నిర్వహించామని పేర్కొన్నారు. ఈ తనిఖీల్లో 725 వాహనాలు స్వాధీనం చేసుకున్నామని వివరించారు. అలాగే 48 మంది అనుమానితులను అదుపులోకి తీసుకున్నామని అన్నారు. ఈ మిగతా 3లో..

ఎస్ఐఆర్‌తో ఓటు హక్కు తొలగించే ప్రయత్నం

- మంత్రి పొన్నం ప్రభాకర్



పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం..

హైదరాబాద్,అక్టోబర్ 16: నగరంలోని గాంధీభవన్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఎస్ఐఆర్ ప్రక్రియ ద్వారా ఓటు హక్కును తొలగించే ప్రయత్నం జరుగుతోందని ఆయన ఆరోపిం చారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలంటే పట్టభద్రులు ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ జంట నగరాల పరిధిలోని పట్టభద్రులు ఈ విషయంలో నిర్లక్ష్యం చేయకుండా ముం దుకు రావాలని సూచించారు. ఓటు నమోదు ద్వారా ప్రజాస్వామ్య పరి రక్షణలో భాగస్వాములు కావాలని.. ఎస్ఐఆర్ ద్వారా జరు గుతున్నాయని తాము ఆరోపిస్తున్న ప్రయత్నాలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఈ అంశంపై అవగాహన కల్పించేందుకు నాయకులు కృషి చేయాలని కోరారు.

హైదరాబాద్ పరిధిలోని 15 నియోజకవర్గాల్లో పోటీ చేసిన అభ్యర్థులు, డీసీసీ అధ్యక్షులు, డివిజన్ అధ్య క్షులతో సమావేశం నిర్వహించినట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. పట్టభద్రుల ఓటు నమోదు మిగతా 3లో..

వరంగల్ డిఐజి ఆఫీస్‌లో ఇద్దరు ఉద్యోగుల సస్పెన్షన్

వివరాలు 2లో..

ఏపీ స్థానిక ఎన్నికల నామినేషన్లలో ఉద్రిక్తత



హైదరాబాద్, అక్టోబర్ 16: ఏపీలో స్థానిక సంస్థల నామినేషన్ల సందర్భంగా ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. నామినేషన్ల మొదటి రోజే వైసీపీ, తెలుగుదేశం శ్రేణుల మధ్య దాడులు చోటుచేసుకున్నాయి. అన్నమయ్య జిల్లా పుంగనూరు నామినేషన్ కేంద్రానికి వైసీపీ అభ్యర్థుల తరపున నామినేషన్లు దాఖలు చేసేందుకు వైసీపీ లోక్‌సభ పక్షనేత, రాజంపేట ఎంపీ మిథున్‌రెడ్డి, నేతలు అక్కడికి వెళ్లారు. మిథున్‌రెడ్డి కాన్వాయ్‌పై టీడీపీ శ్రేణులు రాళ్లు, కర్రలతో దాడిచేశారు. అన్నమయ్య జిల్లా రాయచోటి ఎస్ఎన్‌కాలనీలో మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత గడికోట శ్రీకాంత్‌రెడ్డి కార్యాలయంపై టీడీపీ శ్రేణులు దాడికి పాల్పడ్డాయి. వైసీపీ కార్యాలయం, అక్కడ ఉన్న వాహనాలకు నిప్పుపెట్టారు. ఈ ఘటనలో 15 కార్లు ధ్వంసమవ్వగా, నాలుగు వాహనాలు కాలిపోయాయి. గడికోట శ్రీకాంత్‌రెడ్డి ఆఫీస్ లోపలే ఉన్నారు. పరిస్థితిని అదుపుచేసేందుకు పోలీసులు మిగతా 3లో..

గద్వాలలో భారీ వర్షం..మారిన వాతావరణంతో ఉపశమనం

వివరాలు 2లో..

మేడిగడ్డ దగ్గర బాంబ్ పేలిన శబ్దం వచ్చింది..!

- దీనిపై విచారణ జరపాలి :
- మాజీ ఈఎన్సీ మురళీధర్ రావు



హైదరాబాద్, అక్టోబర్ 16: మేడిగడ్డ బ్యారేజీపై మాజీ ఈఎన్సీ మురళీధర్ రావు సంచలన వ్యాఖ్యల చేశారు. మేడిగడ్డ దగ్గర బాంబ్ పేలిన శబ్దం వచ్చింది దీని మీద ఇన్వెస్టిగేషన్ చేయండని కాంగ్రెస్ మంత్రుల సమక్షంలో స్పష్టం చేశారు. అక్టోబర్ 21, 2023న మేడిగడ్డ ఏడవ బ్లాకు దగ్గర బాంబు పేలినట్లు పెద్దగా శబ్దం వచ్చింది. పెద్ద చప్పుడు రావడంతో బాంబు పేలిందని అనుమానించి పోలీసులకు ఫిర్యాదు చేశాం. పోలీసులు కూడా ప్రాథమిక విచారణ చేశారని వెల్లడించారు. మట్టి, ఇసుక కుంగడం వల్ల ప్రమాదం జరిగితే స్తంభాలకు పగుళ్లు రావని నిపులుణులు చెబుతున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రేవంత్ రెడ్డి మేడిగడ్డ బ్యారేజీ రిపేర్లకు ఆసక్తి చూపించడం లేదన్నారు.అసాంఘిక శక్తులు బ్యారేజీని కూల్చడానికి కుట్ర చేసినట్టు అప్పట్లో ఇంజినీర్లు పోలీసులకు ఫిర్యాదు చేశామన్నారు. రాజకీయ కుట్రతోనే మేడిగడ్డ పిల్లర్లను బాంబుతో పేల్చారని బీఆర్ఎస్ నాయకులు సైతనం మొదటి నుంచి ఆరోపణలు చేస్తున్నారు. కాగా, మురళీధర్ రావు వ్యాఖ్యలతో మేడిగడ్డపై బలపడుతున్న బీఆర్ఎస్ నేతల అనుమానాలు బలపడుతున్నాయి. ఇప్పటికైనా ఇకనైనా విచారణ చేయాలని ఆయన అభ్యర్థించారు.

సత్యసాయి జిల్లాలో విషాదం..



రిజర్వాయర్‌లో ప్రమాదవశాత్తు పడి ఐదుగురు మహిళలు మృతి

అమరావతి, అక్టోబర్ 16 : ఏపీలోని శ్రీసత్యసాయి జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. పెనుగొండ గొల్లపల్లి రిజర్వాయర్ వద్ద దర్గాపేటకు చెందిన ముస్లిం కుటుంబం విహారయాత్రకు వెళ్లింది. వీరిలో ఐదుగురు మహిళలు రిజర్వాయర్‌లో దిగారు. ప్రమాదవశాత్తు వీరంతా నీట మునిగి చనిపోయారు. కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో అక్కడికి చేరుకుని బాలికల కోసం గాలింపు చర్యలు చేపట్టి మృతదేహాలను బయటకు తీశారు. ఇంకా పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

గద్వాలలో భారీ వర్షం..మారిన వాతావరణంతో ఉపశమనం



గద్వాల,అక్టోబర్16:ఈశాన్య రుతుపవనాల ప్రభావంతో శుక్రవారంజోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. ఈదురుగాలులు, గాలిదుమారం గద్వాలపట్టణంలో భీభత్సాన్ని సృష్టించాయి. ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం కురి సింది.కొన్ని రోజులుగా ఉక్కపోత, ఎండ వేడిమితో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు వర్షంతోవాతావరణం చల్లబడటంతో ఉపశమనం పొందారు. వర్షానికి రోడ్లు జలమయ్యాయి.

వరంగల్ డిఐజి ఆఫీస్‌లో ఇద్దరు ఉద్యోగుల సస్పెన్షన్

సుబేదారి, అక్టోబర్ 16 : భద్రాద్రి జోన్ వరంగల్ డిఐజి కార్యాలయంలో పనిచేస్తున్న ఇద్దరు ఉద్యోగులను సస్పెండ్ చేస్తూ భద్రాద్రి జోన్ వరంగల్ డిఐజి ఎన్ శ్వేత (వరంగల్ పోలీసు కమిషనర్) ఉత్తర్వులు జారీ చేశారు. హనుమకొండ సుబేదారిలోని భద్రాద్రి జోన్ వరంగల్ డిఐజి కార్యాలయంలో సూపరింటెండెంట్‌గా పని చేస్తున్న యుగంధర్, సీనియర్ అసిస్టెంట్ మధుసూదన్ రెడ్డి భద్రాద్రి జోన్ పోలీస్ సిబ్బంది బదిలీల విషయంలో అవినీతికి పాల్పడినట్లు ఆరోపణలు వచ్చాయి.భద్రాద్రి జోన్ డిఐజి శ్వేత విచారణ జరిపించారు. విచారణలో యుగంధర్, మధుసూదన్ రెడ్డి అవినీతి పాల్పడినట్లు రుజువు కావడంతో సస్పెన్షన్ వేటు వేశారు.


పీవీ ఎక్స్‌ప్రెస్‌వేపై యాక్సిడెంట్..

- ఒకదానికొకటి ఆరు కార్లు ఢీ

హైదరాబాద్, అక్టోబర్ 16: హైదరాబాద్‌లోని పీవీ నరసింహారావు ఎక్స్‌ప్రెస్‌వేపై రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. పిల్లర్ నంబర్ 131 సమీపంలో ఆరంఘర్ వైపు వెళ్లే మార్గంలో ఓ కారు అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టింది. దీంతో వెనుక నుంచి వస్తున్న మరో ఐదు కార్లు వరుసగా ఢీకొన్నాయి. ఈ ఘటనతో ఎక్స్‌ప్రెస్‌వేపై కొద్దిసేపు ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది.పోలీసుల కథనం ప్రకారం.. ఎక్స్‌ప్రెస్‌వేపై వెళ్తున్న ఓ కారు అకస్మాత్తుగా అదుపు తప్పి డివైడర్‌పైకి దూసుకెళ్లింది. అనంతరం అక్కడున్న విద్యుత్ స్తంభాన్ని ఢీకొని నిలిచిపోయింది. వెనుక నుంచి వేగంగా వస్తున్న వాహనదారులు ముందున్న కారును గమనించి బ్రేకులు వేసేలోపే ఒకదాని వెనుక ఒకటి ఐదు కార్లు ఢీకొన్నాయి. దీంతో మొత్తం ఆరు కార్లు ప్రమాదానికి గురయ్యాయి. ఢీకొన్న ధాటికి వాహనాల ముందు, వెనుక భాగాలు దెబ్బతిన్నాయి.

భట్టి వర్సెస్ రేవంత్.. ముదురుతున్న వివాదం

- విద్యుత్ అధికారులపై
- సీఎం వ్యాఖ్యలతో కలకలం



హైదరాబాద్, అక్టోబర్ 16: సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మధ్య వివాదం మరింత ముదురుతోంది. విద్యుత్ శాఖ అధికారుల పనితీరును భట్టి విక్రమార్క ప్రశంసించిన మరుసటి రోజే.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విద్యుత్ కోతలపై అధికారుల తీరును తప్పుబట్టడం చర్చకు దారితీసింది. ఈ పరిణామాలతో ప్రభుత్వంలోని కీలక నేతల మధ్య విభేదాలు ఉన్నాయా? అనే చర్చ అధికార వర్గాల్లో మొదలైనట్లు సమాచారం.విద్యుత్ సరఫరాను నిరంతరాయంగా అందించేందుకు అధికారులు, సిబ్బంది నిరంతరం కృషి చేస్తున్నారని భట్టి విక్రమార్క ప్రశంసించారు. అయితే, విద్యుత్ కోతల అంశంపై మరుసటి రోజే రేవంత్‌రెడ్డి అధికారుల పనితీరుపై తీవ్ర వ్యాఖ్యలు చేయడం విద్యుత్ శాఖ వర్గాల్లో చర్చకు కారణమైంది. విద్యుత్ సరఫరాలో ఎదురవుతున్న సమస్యలకు అధికారులనే బాధ్యులను చేయడం సరికాదని భట్టి విక్రమార్క భావిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. తన శాఖ వ్యవహారాల్లో ముఖ్యమంత్రి జోక్యం చేసుకుంటున్నారనే అసహనం కూడా ఆయనకు ఉన్నట్లు అధికార వర్గాల్లో చర్చ సాగుతున్నట్లు సమాచారం. యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ చీఫ్ ఇంజినీర్‌పై సస్పెన్షన్ చర్యలు తీసుకోవడం, విద్యుత్ అధికారుల పనితీరును పరిశీలించేందుకు ప్రభుత్వం కమిటీని ఏర్పాటు చేయడం కూడా చర్చకు దారితీసింది. విద్యుత్ కోతలకు అధికారులే కారణమన్నట్లుగా వ్యవహరించడం, వరుస చర్యలు తీసుకోవడంపై కొందరు అధికారులు అసంతృప్తితో ఉన్నట్లు సమాచారం. విద్యుత్ ఉత్పత్తి, సరఫరా వ్యవస్థలో ఉన్న సమస్యలను సమగ్రంగా పరిశీలించకుండా అధికారులపై చర్యలు తీసుకోవడం ఎంతవరకు సమంజసమనే అభిప్రాయాలు వ్యక్తమవు తున్నట్లు తెలుస్తోంది.యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌ను జెన్‌కో ఎండీ సందర్శించిన నేపథ్యంలో విద్యుత్ శాఖ అధికారుల మధ్య ఈ అంశంపై చర్చ జరిగినట్లు సమాచారం. ముఖ్యమంత్రి ఏర్పాటు చేసిన కమిటీకి సహకరించకూడదనే అభిప్రాయం కొందరు సిబ్బందిలో వ్యక్తమైనట్లు ప్రచారం జరుగుతోంది.

అభిజీత్ దీప్కే, నేహా బోరాను అరెస్ట్

- నిరసన ప్రదేశంలో కఠిన ఆంక్షలు



న్యూఢిల్లీ, అక్టోబర్ 16: లెహ్రా దో తిరంగా పేరుతో శుక్రవారం సాయంత్రం ర్యాలీ చేపట్టాలని సీజేపీ పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ముందు జాగ్రత్త చర్యగా ఢిల్లీ పోలీసులు సీజేపీ ఫౌండర్ అభిజీత్ దీప్కేను అదుపులోకి తీసుకున్నారు. అలాగే, ఈ ర్యాలీకి వెళ్తున్న ఏఐఎస్ఏ అధ్యక్షురాలు నేహా బోరాను కూడా ఢిల్లీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దీప్కేను ఢిల్లీ, ఝండేవాలన్‌లోని నివాసం నుంచి అదుపులోకి తీసుకోగా.. నేహా బోరాను మండి హౌజ్ నుంచి అరెస్టు చేశారు.వీరిద్దరినీ అదుపులోకి తీసుకుంటున్న సమయంలో ఉద్రిక్తత తలెత్తింది. అటు పోలీసులు, ఇటు మీడియా.. మధ్యలో దీప్కే మద్దతుదారులతో ఈ ప్రదేశంలో ఘర్షణ వాతావరణం నెలకొంది. దీప్కేను పోలీసులు అరెస్టు చేసి, తమ వాహనంలో తీసుకుని వెళ్లారు. అంతకుముందు దీప్కేకు ఢిల్లీ పోలీసులు రెండు వేర్వేరు నోటీసులు ఇచ్చారు. సెంట్రల్ పార్క్ వద్ద దీక్షకు వెళ్లకూడదని సూచిస్తూ.. ఢిల్లీ పోలీస్ యాక్ట్ కింద పోలీసులు ఒక నోటీస్ జారీ చేశారు. అనంతరం.. బీఎన్ఎస్ సెక్షన్ 163 కింద సౌత్ వెస్ట్ ఢిల్లీ పోలీసులు మరో నోటీస్ జారీ చేశారు. ఈ సమయంలో దీప్కే నివాసం వద్ద భారీ స్థాయిలో పోలీసులు మోహరించారు. తన అరెస్టు సమయంలో దీప్కే పోలీసులతో ఘర్షణకు దిగారు. సెంట్రల్ పార్క్ వద్ద ఆందోళన చేయడానికి వీల్లేదన్న పోలీసులతో.. మరో చోటును చూపించాల్సిందిగా కోరాడు. మరో ప్రదేశం గురించి తర్వాత చెబుతామని, ఇప్పుడు అదుపులోకి తీసుకుంటున్నామని పోలీసులు తెలిపారు. తానేమీ చట్టాన్ని ఉల్లంఘించడం లేదని, తనను ఎందుకు అదుపులోకి తీసుకుంటున్నారని ప్రశ్నించారు. మరోవైపు ఈ రోజు నిరసన జరగాల్సి ఉన్న కన్నాట్ ప్లేస్, సెంట్రల్ పార్క్‌ను పోలీసులు మూసివేశారు. పార్క్ వద్ద ఆంక్షలు విధించారు. భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.దీంతో సెంట్రల్ ఢిల్లీ పరిసరాల్లో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. సీఈసీ జ్ఞానేష్ కుమార్ రాజీనామా డిమాండ్‌తో సీజేపీ ఆందోళన నిర్వహిస్తోంది. ఈ క్రమంలో నిబంధనలు ఉల్లంఘించారంటూ రెండు రోజులక్రితం ఢిల్లీ పోలీసులు సీజేపీ అగ్రనేతలు అశుతోష్ రాంకా, సౌరవ్ దాస్‌ను అరెస్టు చేసి, కోర్టులో హాజరుపరిచారు. వారికి కోర్టు ఐదు రోజుల జుడీషియల్ కస్టడీ విధించింది. ప్రస్తుతం ఇద్దరూ తిహార్ జైలులో ఉన్నారు.

కేరళ మాజీ సీఎం పినరయి విజయన్‌కు ఈడీ సమన్లు..

- మనీ లాండరింగ్ కేసులో
- అక్టోబర్ 23న విచారణ



న్యూఢిల్లీ, అక్టోబర్ 16: కేరళ మాజీ సీఎం పినరయి విజయన్‌కు ఈడీ షాకిచ్చింది. సీఎంఎల్ఆర్ మనీ లాండరింగ్ కేసులో నోటీసులు జారీ చేసింది. అక్టోబర్ 23న విచారణకు హాజరు కావాలని ఈడీ ఆదేశించింది. మనీలాండరింగ్ కేసులో కేరళ హైకోర్టును ఈడీ ఆశ్రయించింది. దీనిపై స్పందించిన కోర్టు.. ఈ కేసులో మాజీ సీఎం విజయన్‌తోపాటు ఆయన కూతురు వీణా విజయన్‌పై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని హైకోర్టు ఆదేశించింది.ఈ నేపథ్యంలో కేసు విచారణ కోసం కోచిలోని తమ కార్యాలయంలో అక్టోబర్ 23న హాజరు కావాలని విజయన్‌ను ఈడీ ఆదేశించింది. అయితే, తమపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలంటూ కేరళ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను సవాలు చేస్తూ విజయన్ శుక్రవారం సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలివి. ఈ ఏడాది మేలో ఈడీ అధికారులు సీఎంఆర్ఎల్ సంస్థ ప్రమోటర్లపై దాడులు జరిపారు. దీనిలో భాగంగా విజయన్ కూతురు వీణా విజయన్ ఇంటిపై కూడా దాడులు జరిపారు. ఈ సందర్భంగా కొన్ని కీలక డాక్యుమెంట్లు లభించాయి.ఇండియా నుంచి భారీ ఎత్తున డబ్బు దుబాయ్, విదేశాలకు తరలించినట్లుగా ఆ డాక్యుమెంట్లలో ఉంది. 3.49 లక్షల యూఏఈ దిర్హామ్స్ (రూ.85 లక్షలు) దుబాయ్‌కు తరలించారు. అలాగే, ఇండియా నుంచి రూ.20.05 కోట్ల భారత కరెన్సీ కూడా విదేశాలకు తరలించారు. హవాలా లావాదేవీల ద్వారా ఈ సొమ్మును విదేశాలకు తరలించినట్లు ఈడీ అనుమానిస్తోంది. విజయన్ సీఎంగా ఉన్న సమయంలో ఆయన పాత్రపై కూడా ఈ విషయంలో అనుమానాలున్నాయి. ప్రభుత్వం నుంచి సీఎంఆర్ఎల్ సంస్థకు లబ్ధి చేకూరినట్లుగా ఆరోపణలున్నాయి.ఈ నేపథ్యంలోనే ఈ అంశంపై విచారించేందుకు ఈడీ సిద్ధమైంది. పినరయి విజయన్, వీణా విజయన్‌పై కేసు నమోదు చేయాలని కోర్టును ఈడీ ఆశ్రయించింది. దీంతో తాజాగా పినరయి విజయన్‌కు సమన్లు జారీ చేసింది.

ఒకటి కాదు మూడు ఆధారాలు చూపిస్తా..

- మెడికవర్ ఆసుపత్రి షేర్లపై రేవంత్‌రెడ్డికి క్రిశాంక్ సవాల్!



హైదరాబాద్, అక్టోబర్ 16: మెడికవర్ ఆసుపత్రి అంశంలో సీఎం రేవంత్ రెడ్డి దాటవేత ధోరణిపై బీఆర్ఎస్ నాయకుడు మన్నె క్రిశాంక్ మండిపడ్డారు. తమ కుటుంబానికి మెడికవర్‌లో వాటాలు ఉన్నాయనడానికి ఆధారాలు ఉన్నాయా? అంటూ చేసిన వ్యాఖ్యలపై కౌంటరిచ్చారు. ఒకటి కాదు.. మూడు ఆధారాలు చూపిస్తా.. చర్చకు సిద్ధమేనా అని రేవంత్ రెడ్డికి సవాలు విసిరారు. ఈ మేరకు సోషల్‌మీడియాలో ఒక వీడియోను రిలీజ్ చేశారు.రేవంత్‌రెడ్డికి సన్నిహితులుగా పేర్కొంటున్న అన్నం శరత్‌రెడ్డి, బ్రహ్మానందరెడ్డి, దుంప శిరీషారెడ్డికి మెడికవర్ ఆసుపత్రితో పాటు మ్యాక్స్ బీఎన్ ఫార్మా, మైండ్ వాల్ట్ సంస్థల్లో షేర్లు ఉన్నాయంటూ క్రిశాంక్ వివరాలను ప్రస్తావించారు. అన్నం శరత్‌రెడ్డికి మెడికవర్ ఆసుపత్రిలో 5,08,800 షేర్లు, మ్యాక్స్ బీఎన్ ఫార్మాలో 1,08,000 షేర్లు ఉన్నాయని పేర్కొన్నారు. బ్రహ్మానందరెడ్డికి మెడికవర్‌లో 28,78,192 షేర్లు, మైండ్ వాల్ట్‌లో 65,834 షేర్లు ఉన్నాయని తెలిపారు. అలాగే దుంప శిరీషారెడ్డికి మెడికవర్‌లో 46,46,596 షేర్లు, మ్యాక్స్ బీఎన్ ఫార్మాలో 37 లక్షల షేర్లు, మైండ్ వాల్ట్‌లో 1,97,500 షేర్లు ఉన్నాయని ఆరోపించారు.ఈ ముగ్గురికి ఆయా సంస్థల్లో వాటాలు ఉన్నాయని చెబుతూ, వాటి వివరాలపై ముఖ్యమంత్రి స్పష్టత ఇవ్వాలని క్రిశాంక్ కోరారు. వీరిలో కొందరికి రేవంత్‌రెడ్డి కుటుంబంతో బంధుత్వ సంబంధాలు ఉన్నాయని కూడా ఆయన తన పోస్టులో పేర్కొన్నారు. మెడికవర్ ఆసుపత్రిని అమ్మేసి రూ.13,200 కోట్ల నల్లధనాన్ని తెల్లధనంగా మార్చుకున్నారంటూ ఆరోపించారు. కష్టకాలంలో ఉన్న రైతులకు ఆ మొత్తాన్ని పంచాలని వ్యాఖ్యానించారు.

తెలంగాణ ఇంజినీర్లపైనే వేటు.. వైటీపీఎస్‌లో ఆంధ్రా అధికారులకు పెత్తనం



హైదరాబాద్, అక్టోబర్ 16: స్వరాష్ట్రం సిద్ధించి పుష్కరకాలం దాటినా కొన్నిచోట్ల ఇంకా ఆంధ్రా ప్రాంత ఆధిపత్యం కొనసాగుతూనే ఉన్నది. స్వరాష్ట్రానికి చెందిన విద్యుత్తు సంస్థల్లో ఆంధ్రా అధికారులే ఇప్పటికీ పెత్తనం చెలాయిస్తున్నారు. వారి వివక్షకు తెలంగాణ బిడ్డలే బలి పశువులు అవుతున్నారు. తెలంగాణ వ్యతిరేకులు, ఆంధ్రా ప్రాంతం వారికి మాత్రం ఆ సంస్థల్లో రెడ్‌కార్పెట్ పరుస్తున్నారు. నల్లగొండ జిల్లా దామరచర్ల మండల పరిధిలోని యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ (వైటీపీఎస్)లో ఇప్పుడు ఇదే తంతు జరుగుతున్నది. తెలంగాణకు చెందిన ఆ ప్లాంట్ స్టేజ్-1 చీఫ్ ఇంజినీర్ బీ సురేశ్‌ను జెన్‌కో యాజమాన్యం బుధవారం సస్పెండ్ చేసింది. ఈ మేరకు జెన్‌కో సీఎండీ హరీశ్ ఉత్తర్వులు జారీచేశారు.సురేశ్ సస్పెన్షన్‌పై తెలంగాణ ఇంజినీర్లు, ఉద్యోగులు భగ్గుమన్నారు. జెన్‌కో యాజమాన్యం చర్యలను తీవ్రంగా నిరసిస్తున్నారు. జెన్‌కో థర్మల్, ప్రాజెక్ట్స్ డైరెక్టర్ రాజశేఖర్‌రెడ్డి, యాదాద్రి డిజైన్లు ఖరారు చేసిన థర్మల్ ప్రాజెక్ట్స్ కన్‌స్ట్రక్షన్ సీఈగా పీవీ శ్రీనివాస్, ఇదే యాదాద్రి పవర్‌ప్లాంట్‌లో స్టేజ్-2 సీఈగా సూర్యనారాయణ పనిచేస్తున్నారు. వీరంతా ఆంధ్రా ప్రాంతానికి చెందిన వారే కావడం గమనార్హం. ప్లాంట్ నడువకున్నా, ఏవైనా లోపాలున్నా వీరే బాధ్యత వహించాల్సి ఉంటుంది. కానీ, వారిపై ఎలాంటి చర్యలు తీసుకోని యాజమాన్యం, తెలంగాణ అధికారిపైనే ఎలా వేటు వేస్తుందని ఉద్యోగ సంఘాల నేతలు ప్రశ్నిస్తున్నారు. ఆంధ్రా ప్రాంతీయులను పక్కనపెట్టి.. ఒకే ఒక్క తెలంగాణ బిడ్డ సురేశ్‌ను ఎలా సస్పెండ్ చేస్తారని నిలదీస్తున్నారు. చర్యలు తీసుకునే ముందు షోకాజ్ నోటీసు ఇవ్వాలి. లిఖితపూర్వక వివరణ కోరాలి. సదరు ఇంజినీర్ ఇచ్చిన వివరణ సవ్యంగా లేకపోతేనే చర్యలు తీసుకోవాలి. కానీ, ఇవేమీ లేకుండానే సీఈ సురేశ్‌పై చర్యలు తీసుకున్నారని ఈ ప్రాంత ఇంజినీర్లు ప్రశ్నిస్తున్నారు. టీజీ జెన్‌కో సంస్థ కీలక స్థానాల్లో మొత్తం ఆంధ్రా అధికారులదే హవా సాగుతున్నది. డైరెక్టర్లల్లో ఇద్దరు ఆంధ్రా ప్రాంతంవారే. సింగరేణి సంస్థలో పనిచేసిన వ్యక్తిని ఇక్కడ డైరెక్టర్‌గా నియమించారు. కాకతీయ థర్మల్ ప్లాంట్, శ్రీశైలం, కొత్తగూడెం 5,6,7 ప్లాంట్లలోని కీలక స్థానాల్లోనూ ఆంధ్రావాళ్లే ఉన్నారు. జెన్‌కో చీఫ్ ఫైనాన్స్ ఆఫీసర్, ఎస్ఈ అడ్మినిస్ట్రేషన్, సీఈ, ఎస్ఈ పోస్టుల్లో 90 శాతం ఏపీ వాళ్లే. సీఈ థర్మల్, థర్మల్ ప్లాంట్స్ కన్‌స్ట్రక్షన్స్ సీఈలంతా ఆంధ్రా అధికారులే. థర్మల్‌లో ఇద్దరు, హైడల్‌లో ఒకరి చొప్పున మాత్రమే తెలంగాణ సీఈలు ఉన్నారు. వైటీపీఎస్ విషయంలో జెన్‌కో డైరెక్టర్ ఒకరిది వన్‌మ్యాన్ షోగా నడుస్తున్నది. జెన్‌కోలో రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షల పనులకు సీఈ స్థాయిలోనే ఓపెన్ టెండర్లు ఆహ్వానించి ఖరారు చేయడం ఆనవాయితీ. కానీ, ఇప్పుడు రూ.15 వేల పనులకూ సదరు పెద్ద అధికారి ఆమోదం తప్పనిసరి చేశారు.అత్యవసర పనులకు కొనుగోళ్లను సైతం తానే లాక్కున్నారట. ప్రొప్రైటర్ల ద్వారా సామగ్రి కొనకుండా ఇతర కంపెనీలవి అంటగడుతున్నారని ఆరోపణలున్నాయి. గతంలో తెలంగాణకు చెందిన సీఈ సమ్మయ్యకు ఈడీగా ప్రమోషన్ కల్పించాల్సి ఉండగా, ఇందుకు సంబంధించిన ఫైల్‌ను తొక్కి పెట్టిన యాజమాన్యం, ఇప్పుడు ఏకంగా ఆంధ్రా ప్రాంతానికి చెందిన థర్మల్ ప్రాజెక్ట్స్ కన్‌స్ట్రక్షన్ సీఈగా ఉన్న పీవీ శ్రీనివాస్‌కు దొడ్డిదారిలో ప్రమోషన్ కల్పించి ఈడీగా నియమించింది. తెలం గాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన విద్యుత్తు ఉద్యో గులు.. కాంగ్రెస్ పాలనలో తమకు ప్రాధాన్యం దక్కకపోవడం, ఆంధ్రా అధికారులకే అవకాశాలు వస్తుండటాన్ని జీర్ణించుకోలేకపోతున్నారు. ఆంధ్రా అధికారుల తీరు మారకుంటే మరో ఉద్యమానికి శ్రీకారం చుట్టాల్సి వస్తుందని వారు ఈ మేరకు హెచ్చరించారు.

బలగం TV BALAGAM

balagamtv100@gmail.com

(మొదటిపేజీ తరువాయి)

హైదరాబాద్‌లో కార్ల తయారీ ప్లాంట్ పెట్టండి

ఆర్‌అండ్‌డీ కేంద్రానికి సంబంధించిన పెండింగ్ అనుమతులను వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఇక్కడ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల కేంద్రంలోని బోధి పెవిలియన్‌లో హ్యుందాయ్ మోటార్ ఇండియా ఇంజినీరింగ్ మేనేజింగ్ డైరెక్టర్ చాంగ్యూన్ చో నేతృత్వంలోని ప్రతినిధి బృందం ముఖ్యమంత్రితో సమావేశమైంది. తెలంగాణను కార్ల తయారీకి ప్రధాన కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని సీఎం వారికి తెలిపారు. కార్ల తయారీ పరిశ్రమకు అవసరమైన రవాణా, మౌలిక సదుపాయాలు తెలంగాణలో అందుబాటులో ఉన్నాయని వివరించారు. రాష్ట్రంలో తయారీ రంగాన్ని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం అన్ని రకాల సహాయ సహకారాలూ అందిస్తోందని పేర్కొన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాల గురించి హ్యుందాయ్ బృందానికి తెలిపిన సీఎం.. డిసెంబరులో నిర్వహించినున్న గ్లోబల్ సమ్మిట్‌కు హాజరుకావాల్సిందిగా ఆహ్వానించారు.

ఢిల్లీలో హైటెన్షన్..

అక్కడ జాతీయ జెండాతో ప్రవేశించినందుకు కాక్రోచ్ జనతా పార్టీ సభ్యులు సౌరవ్ దాస్, అశుతోష్ రాంకాలను పోలీసులు అరెస్ట్ చేసి 5 రోజుల జ్యుడీషియల్ కస్టడీకి పంపారు. దీనికి నిరసనగా కాక్రోచ్ జనతా పార్టీ ర్యాలీకి పిలుపునిచ్చింది. అయితే నేడు అభిజీత్ దీప్కేను అదుపులోకి తీసుకోవడానికి ముందే ఆయన ఇంటికి వెళ్లిన ఢిల్లీ పోలీసులు, ఈ మార్చ్ నిర్వహించవద్దంటూ అధికారికంగా నోటీసులు అందజేశారు. బీఎన్ఎస్ సెక్షన్ 163 ప్రకారం జారీ చేసిన ఈ నోటీసులో ఢిల్లీ నగర కేంద్రమైన కన్నాట్ ప్లేస్ పరిసర ప్రాంతాల్లో నిషేధాజ్ఞలు అమలులో ఉన్నాయని పోలీసులు వెల్లడించారు. అంతే కాకుండా ఈ తిరంగా మార్చ్ కు న్యూఢిల్లీ మున్సిపల్ కౌన్సిల్(ఎన్డీఎంసీ) ఎలాంటి ముందస్తు అనుమతి ఇవ్వలేదని.. ఒకవేళ అనుమతి లేకుండా ర్యాలీ కొనసాగిస్తే చట్టాన్ని ఉల్లంఘించినట్లే అవుతుందని హెచ్చరించారు. గాంధీ బొమ్మ ఉన్న తెల్లటి టీ-షర్ట్, బ్లూ డెనిమ్స్ ధరించి భుజంపై జాతీయ జెండా వేసుకున్న 31 ఏళ్ల అభిజీత్ దీప్కేకు పోలీసులు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. జాతీయ జెండాను ఎగురవేయడం నేరం కాదని, కానీ అనుమతి లేకుండా జనాన్ని సమీకరించి ర్యాలీ నిర్వహించడం నిబంధనల ఉల్లంఘన కిందకే వస్తుందని స్పష్టం చేశారు. అలాగే జాతీయ జెండా నియమావళి ప్రకారం జెండాను గౌరవప్రదంగా నిర్వహించాలని సూచించారు. ఇదిలా ఉండగా.. నోటీసులు అందుకుంటున్న సమయంలో "నాపై ఎలాంటి ఆరోపణలు మోపుతున్నారు?" అని అభిజీత్ దీప్కే పోలీసులను ప్రశ్నించగా.. దానికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది.

సహకార సంఘాల బలోపేతానికి కృషి

ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరుతూ వివిధ సహకార సంఘాల అధ్యక్షులు తెలంగాణ భవన్‌లో కేటీఆర్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా సహకార వ్యవస్థ బలహీనపడు తోందని, రైతులకు పంట రుణాలు అందించలేని పరిస్థితులు నెలకొం టున్నాయని సహకార సంఘాల అధ్యక్షులు ఆందోళన వ్యక్తం చేశారు. సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించకుండా నామి నేటెడ్ పాలకవర్గాలతో వ్యవస్థను కొనసాగించడం వల్ల సహకార రంగం తీవ్రంగా ప్రభావితమవుతోందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన సమయంలో సహకార బ్యాంకుల మొత్తం వ్యాపారం సుమారు రూ.13 వేల కోట్లుగా ఉండేదని, కేసీఆర్ నేతృత్వంలోని పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అది రూ.60 వేల కోట్లకు చేరిందని సహకార సంఘాల ప్రతినిధులు వివరించారు. రైతులకు మెరుగైన సేవలు అందించాలనే లక్ష్యంతో అప్పటి ప్రభుత్వం సహకార సంఘాలు, బ్యాంకులను బలోపేతం చేసిందని తెలిపారు. సహకార సంఘాలకు స్వయం ప్రతిపత్తి కల్పించి, ఎన్నికల ద్వారా పాలకవర్గాలను ఏర్పాటు చేయడంతో రైతులకు మరింత చేరువగా సేవలు అందించేందుకు అవకాశం కలిగిందని ప్రతి నిధులు పేర్కొన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించకపోవడంతో సహకార సంఘాల కార్యకలా పాలు దెబ్బతింటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కొన్ని ప్రాంతాల్లో సహకార సంఘాల పదవులను రూ.25 లక్షల నుంచి రూ.30 లక్షల వరకు తీసుకుని కేటాయిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయని ప్రతినిధులు తెలిపారు. ఈ ఆరోపణలపై సంబంధిత వర్గాలు స్పందించాల్సి ఉంది. సహకార బ్యాంకుల సీఈవోలకు పరిమిత అధికారాలు ఉండటంతో రూ.10 లక్షలకు మించిన రుణాల మంజూరుకు అవసరమైన నిర్ణయాలు తీసుకోవడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని వివరించారు. ఈ సమస్యలను పరిష్కరించి, రైతులకు రుణ సదుపాయాలు మెరుగుపడేలా చర్యలు తీసుకోవాలని కోరారు. సహకార సంఘాల అధ్యక్షుల విజ్ఞప్తిపై కేటీఆర్ సానుకూలంగా స్పందించారు. సహకార రంగాన్ని బలోపేతం చేయడంతో పాటు, సంఘాలకు ఎన్నికలు నిర్వహించేలా అవసరమైన చర్యలకు బీఆర్ఎస్ మద్దతుగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. సహకార సంఘాల సమస్యల పరిష్కారానికి తమ వంతు సహకారం అందిస్తామని స్పష్టం చేశారు.

ఇండియా బ్లాక్ నిరసనల్లో టీవీకే..

ఇండియా బ్లాక్‌తోనూ ఆ పార్టీ సంబంధాలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో జాతీయ స్థాయిలో జరిగే నిరసనల్లో టీవీకే పాల్గొననుందనే ప్రకటన రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. టీవీకే జాతీయ స్థాయి నిరసనల్లో పాల్గొంటే, ఎన్నికల సంఘానికి సంబంధించిన అంశాలపై ఇండియా బ్లాక్ చేపట్టే ఆందోళనల్లో ఆ పార్టీ భాగస్వామ్యం మరింత స్పష్టమవుతుంది. అయితే, నిరసనల్లో పాల్గొనే తేదీ, కార్యక్రమాల వివరాలు వెల్లడికావాల్సి ఉంది.

హైదరాబాద్‌లో అర్ధరాత్రి నాకాబందీ..


ఆపరేషన్ కవచ్‌లో 5 మైనర్ డ్రైవింగ్ కేసులు నమోదు చేశామని తెలిపారు. ఇక ఈ తనిఖీల్లో ఓ ఆయుధం స్వాధీనం చేసుకోగా.. రెండు గంజాయి కేసులు నమోదు చేశామని చెప్పారు. అయితే ఈ తనిఖీల్లో అత్యధికంగా గోల్కొండ జోన్‌లో సరైన పత్రాలు లేని 213 వాహనాలు స్వాధీనం చేసుకున్నామని వివరించారు. జూబ్లీహిల్స్ జోన్‌లో 18 వాహనాలు డిటైన్.. 8 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. నంబర్ ప్లేట్లు తారుమారు చేస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని వాహనదారులను హెచ్చరించారు. నంబర్ ప్లేట్లను స్పష్టంగా ఉంచుకోవాలంటూ వాహనదారులకు నగర పోలీస్ కమిషనర్ సీపీ సజ్జనార్ స్పష్టం చేశారు.

ఎస్ఐఆర్‌తో ఓటు హక్కు తొలగించే ప్రయత్నం

ప్రక్రియతో పాటు ఎన్నికల్లో అనుసరించాల్సిన కార్యాచరణపై నాయకులతో చర్చిం చా రు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఉద్యోగులు, న్యాయవా దు లు, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారా నికి కృషి చేస్తుందని పేర్కొన్నారు.పట్టభద్రుల సమస్యలపై ప్రభుత్వం దృష్టి సారిస్తోందని, వారి సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటోందని తెలిపారు. పట్టభద్రుల కాంగ్రెస్ అభ్యర్థి సామా రామ్మోహన్ రెడ్డి గెలుపునకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. పట్టభద్రులు తమ ఓటు హక్కును నమోదు చేసుకోవడంతో పాటు ప్రజాస్వామ్య ప్రక్రియలో చురుకుగా పాల్గొనాలని మంత్రి విజ్ఞప్తి చేశారు.

ఏపీ స్థానిక ఎన్నికల నామినేషన్లలో ఉద్రిక్తత

ఇరువర్గాలను చెదరగొట్టారు. తిరుపతిలో



మేయర్ ఎన్నికల నామినేషన్ల కేంద్రాల వద్ద ఘర్షణ చోటుచేసుకున్నది. కొర్లగుంట, బైరాగిపట్టెడ ప్రాంతాల్లో వైసీపీ నేతలు ఆందోళనలు చేపట్టారు. శ్రీసత్యసాయి జిల్లా ధర్మవరం మున్సిపల్ వద్ద స్వల్ప ఘర్షణ వాతావరణం కనిపించింది. ఈ క్రమంలో పరిస్థితి తీవ్రతను గుర్తించిన రాష్ట్ర ఐజీ జిల్లాల ఎస్పీలతో అత్యవసర సమీక్ష నిర్వహించి కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఘర్షణలపై రాష్ట్ర ఎన్నికల సంఘం నివేదికలు కోరింది. దాడి ఘటనకు సంబంధించి వైసీపీ ఎంపీ మిథున్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డికి వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ ఫోన్ చేసి ఘటనకు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలో ఎన్నికలు సజావుగా జరిగేలా చూడాలన్న ఉద్దేశం సీఎం చంద్రబాబుకు లేదని జగన్ ఆరోపించారు. రెండున్నరేండ్ల పాలనపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉన్నదని, అందుకే అరాచకాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. ఎంపీ కే భద్రత లేదంటే పరిస్థితులు ఏవిధంగా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చని తెలిపారు. దాడులు జరుగుతున్నా పోలీసులు మౌనంగా ఉంటున్నారని పేర్కొన్నారు. ఎన్నికలను ధైర్యంగా ఎదుర్కొంటామని తెలిపారు.

'మెడికవర్' ముఖ్యమంత్రి కుటుంబీకులదే!

చెందిన కంపెనీ మైండ్‌వాల్ట్‌లో 65,834 షేర్లు ఉన్నట్టు వెల్లడించారు. దుంప శిరీషారెడ్డికి మెడికవర్‌లో 46,46,596 షేర్లు, మ్యాక్స్ బియాన్ ఫార్మాలో 37 లక్షల షేర్లు, మైండ్‌వాల్ట్‌లో 1,97,500 షేర్లు ఉన్నాయని సంచలన విషయాలను బయటపెట్టారు.శరత్‌రెడ్డి, బ్రహ్మానందరెడ్డి, దుంప శిరీష.. మెడికవర్ దవాఖాన, మ్యాక్స్‌బియాన్ ఫార్మా, మైండ్‌వాల్ట్‌లో డైరెక్టర్లుగా షేర్లు కలిగి ఉన్నారని తెలిపారు. రేవంత్‌రెడ్డికి దమ్ముంటే ఈ మూడింటికీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. 'మెడికవర్ దవాఖానతో మీ అల్లుడు, అమ్మాయికి సంబంధం ఏంది' అని ప్రశ్నించారు. ఇటీవలి ప్రెస్‌మీట్‌లో మెడికవర్ వ్యవహారంపై జర్నలిస్టులు ప్రశ్నలు అడుగగా, 'పెయిడ్ క్వశ్చన్.. రిబ్బన్ కటింగ్' అంటూ దాటవేయడంలో ఆంతర్యమేందని ప్రశ్నించారు. మెడికవర్ దవాఖానను ప్రమోట్ చేసి, విక్రయించిన తర్వాత రూ.13,200 కోట్లు వచ్చింది నిజంకాదా? అని నిలదీశారు.

కేబుల్ ఛానల్ జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలి

- టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య





హైదరాబాద్, అక్టోబర్ 16: తెలంగాణలో అర్హులైన కేబుల్ ఛానల్ జర్నలిస్టులకు అక్రెడిటేషన్ కార్డులు వెంటనే మంజూరు చేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన కేబుల్ ఛానల్ జర్నలిస్టులు,యాజమాన్యం ప్రతినిధులతో కలిసి సమాచార భవన్ లో ఐఅండ్ పీఆర్ కమిషనర్ ముకుంద రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా మామిడి సోమయ్య మాట్లాడుతూ,కేబుల్ ఛానల్ జర్నలిస్టులు స్థానిక ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని,అటువంటి అర్హత కలిగిన జర్నలిస్టు లకు నిబంధనల ప్రకారం అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వక పోవడం అన్యాయమని అన్నారు. మారుతున్న టెక్నాలజీ మేరకు కేబుల్ టీవీలతో పాటు,కొత్త టెక్నాలజీతో నడుస్తున్న ఐపీ టీవీలను కూడా ప్రభుత్వం గుర్తించి ఐపీ టీవీలకు కూడా అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేయాలని కోరారు. పెండింగ్ సమస్యలను పరిష్కరించి, కార్డుల మంజూరు ప్రక్రియను వేగవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కేబుల్, ఐపీ టీవీ చానల్స్ ప్రతినిధులు దేవేందర్‌రెడ్డి,శుభాష్‌గౌడ్, రవికుమార్, కుమారస్వామి, సుధాకర్‌గౌడ్, బీజే రవికుమార్, భరత్ కుమార్, రాయపర్తి భానుప్రసాద్, పిట్ల ప్రతాప్, ఎం. కృష్ణ ప్రసాద్, బ్రహ్మం, గిరిబాబు, కళ్యాణ్ కుమార్, గోవింద్ పాల్గొన్నారు.

ప్రియుడి బెయిల్ కోసం డ్రగ్స్ క్యారియర్‌గా మారిన యువతి

- విజయవాడ రైల్వే స్టేషన్‌లో అరెస్ట్!
- బెంగళూరు నుంచి 110 గ్రాముల ఎండీఎంఏ తరలింపు..
- రూ.50 వేల కమీషన్‌కు ఒప్పందం



హైదరాబాద్, అక్టోబర్ 16:
ప్రియుడు జైలులో ఉండటంతో అతడికి బెయిల్ ఇప్పించేందుకు అవసరమైన డబ్బు సంపాదించాలని ఓ యువతి డ్రగ్స్ రవాణాకు అంగీకరించిన ఘటన విజయవాడలో వెలుగులోకి వచ్చింది. బెంగళూరు నుంచి ఎండీఎంఏ మాదక ద్రవ్యాలను తీసుకొస్తుండగా పోలీసులు ఆమెను విజయవాడ రైల్వే స్టేషన్‌లో అరెస్ట్ చేశారు. ఈ కేసులో పరారీలో ఉన్న ప్రధాన నిందితుడు బషీర్‌ను కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.వివరాల్లోకి వెళ్తే.. విజయవాడలోని పటమటకు చెందిన నాగ సౌమ్యకు మాదక ద్రవ్యాలు తీసుకునే అలవాటు ఉన్నట్లు సమాచారం. ఆమె ప్రియుడు కాశీవర్ధన్ మూడు నెలల క్రితం డ్రగ్స్ సరఫరా కేసులో చిత్తూరులో అరెస్టయ్యాడు. ప్రస్తుతం అతడు జైలులో ఉన్నాడు. ప్రియుడికి బెయిల్ ఇప్పించేందుకు అవసరమైన డబ్బులు లేకపోవడంతో నాగసౌమ్య డ్రగ్స్ రవాణా చేయాలని నిర్ణయించుకున్నట్లు పోలీసుల విచారణలో వెల్లడైనట్లు సమాచారం. విజయవాడలోని కృష్ణలంకకు చెందిన డ్రగ్స్ సరఫరాదారు బషీర్.. బెంగళూరు నుంచి మాదక ద్రవ్యాలను తీసుకొస్తే రూ.50 వేల కమీషన్ ఇస్తానని నాగసౌమ్యకు ఆశ చూపించాడు. దీంతో ఆమె ఈ నెల 13న బెంగళూరులోని యలహంకకు వెళ్లింది. అక్కడ ఓ గుర్తుతెలియని వ్యక్తి నుంచి రెండు ప్యాకెట్లలో ఉన్న 110 గ్రాముల ఎండీఎంఏ డ్రగ్స్‌ను తీసుకుంది. అనంతరం బెంగళూరు--హౌరా ఎక్స్‌ప్రెస్ రైలులో విజయవాడకు బయలుదేరింది. డ్రగ్స్ రవాణా జరుగుతున్నట్లు ముందస్తు సమాచారం అందడంతో ఈగల్ ఇన్‌స్పెక్టర్ రవీంద్ర, జీఆర్పీ ఇన్‌స్పెక్టర్ రమణ తమ బృందాలతో విజయవాడ రైల్వే స్టేషన్‌లో నిఘా ఏర్పాటు చేశారు. రైలులో పోలీసులు తనిఖీలు నిర్వహిస్తున్న విషయాన్ని గమనించిన నాగసౌమ్య, వెంటనే బషీర్‌కు ఫోన్ చేసి సమాచారం అందించింది. దీంతో బషీర్ స్టేషన్ నుంచి పరారయ్యాడు. అయితే, పోలీసులు నాగసౌమ్యను క్షుణ్ణంగా తనిఖీ చేయగా.. ఆమె ప్యాంటు లోపల ప్రత్యేకంగా కుట్టించిన జేబులో దాచిన డ్రగ్స్ ప్యాకెట్లు బయటపడ్డాయి. వాటిని స్వాధీనం చేసుకున్న పోలీసులు ఆమెను అరెస్ట్ చేశారు. ఈ ఘటనలో పరారైన బషీర్ కోసం పోలీసులు గాలింపు చేపట్టారు. చివరకు బుధవారం విజయవాడలో అతడిని కూడా అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు. డ్రగ్స్ ఎక్కడి నుంచి సరఫరా అవుతున్నాయి? ఈ వ్యవహారంలో ఇంకా ఎవరెవరి ప్రమేయం ఉంది? అనే కోణాల్లో పోలీసులు దర్యాప్తు చేపట్టినట్లు సమాచారం. ప్రియుడి బెయిల్ కోసం డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో డ్రగ్స్ రవాణాకు అంగీకరించినట్లు చెబుతున్న నాగసౌమ్య ఉదంతం మాదక ద్రవ్యాల అక్రమ రవాణా వ్యవహారాన్ని మరోసారి వెలుగులోకి తెచ్చింది. యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని, అక్రమ రవాణా వంటి కార్యకలాపాల్లో పాల్గొంటే చట్టపరమైన పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఈ ఘటన హెచ్చరిస్తోంది.

అభ్యర్థులకు యోగ్యత పత్రాల పంపిణీ

- నవ మహిళా సాధికార కేంద్రంలో శిక్షణ పూర్తి
- మహిళలు కంప్యూటర్ పరిజ్ఞానంతో ఆర్థికంగా ఎదగాలి:
- డీఈఓ ఎస్. శంభుప్రసాద్



హైదరాబాద్, అక్టోబర్ 16: నవ లిమిటెడ్, పాల్వంచ ఆధ్వర్యంలో కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్) కార్యక్ర మా ల్లో భాగంగా ఏర్పాటు చేసిన నవ మహిళా సాధికార కేంద్రంలో టాలీ, డీటీపీ కోర్సుల్లో శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు యోగ్యత పత్రాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విద్యా శాఖ అధికారి (డీఈఓ) ఎస్. శంభుప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డీటీపీ కోర్సులో శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థి సత్య మా ట్లాడుతూ.. నవ మహిళా సాధికార కేంద్రం తమ లాంటి ఎంతోమంది మహిళలకు ఉచితంగా శిక్షణ అందిస్తూ ఉపాధి అవకాశాలకు మార్గం చూపుతోం దని తెలిపారు. కేంద్రంలో నేర్చుకున్న నైపుణ్యాల ద్వారా చదువుకుంటూనే పార్ట్‌టైమ్ ఉద్యోగం చేస్తు న్నానని పేర్కొన్నారు. ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు మహిళలు స్వయం సమృద్ధి సాధించేందుకు ఎంత గానో ఉపయోగపడతాయని అన్నారు. నవ మహిళా సాధికార కేంద్రం ప్రతినిధి ఎం. శ్రీనివాసరావు మా ట్లాడుతూ.. 1975లో నవ భారతి సంస్థ ప్రారంభమై నప్పటి నుంచి సంస్థ అభివృద్ధితో పాటు పరిసర ప్రాంతాల అభివృద్ధికి, మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. పరిసర ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు కంటి, దంత పరీక్షలు నిర్వహించినట్లు వివరించారు.నవ మహిళా సాధికార కేంద్రం ద్వారా ఇప్పటివరకు 5,500 మందికి పైగా అభ్యర్థులు వివిధ కోర్సుల్లో శిక్షణ పూర్తి చేసుకున్నారని తెలిపారు. మహిళలకు ఉపాధి అవకాశాలను పెంపొందించడంతో పాటు కంప్యూటర్ పరిజ్ఞానం, వృత్తి నైపుణ్యాలను అందించడమే కేంద్రం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ముఖ్య అతిథి ఎస్. శంభుప్రసాద్ మాట్లాడుతూ.. మహిళలు కంప్యూటర్ పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకొని భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. నేటి పోటీ ప్రపంచంలో సాంకేతిక పరిజ్ఞానం, వృత్తి నైపుణ్యాలు ఉపాధి అవకాశాలను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనతో పాటు మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు నవ లిమిటెడ్ చేస్తున్న కృషిని ఆయన అభినందించారు. ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు మహిళల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు స్వావలంబన దిశగా ముందుకు సాగేందుకు దోహదపడతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నవ లిమిటెడ్ హెడ్--సీఎస్ఆర్ డి. సుధాకర్, డీజీఎం--మెకానికల్ ఆపరేషన్స్ పి. రమేష్, నవ భారత్ పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ ఎం.వి.కె. ప్రసాద్, నవ మహిళా సాధికార కేంద్రం సిబ్బంది శిరీష, దివ్య, అరుణతో పాటు శిక్షణ పొందిన విద్యార్థులు పాల్గొన్నారు.

రాహుల్ గాంధీ దాదాగిరి చేస్తున్నారా?..

కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం

హైదరాబాద్, అక్టోబర్ 16: కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీరుపై కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కేంద్ర ఎన్నికల సంఘాన్ని, ఎన్నికల అధికారులను లక్ష్యంగా చేసుకుని రాహుల్ వ్యాఖ్యలు చేయడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ దేశంలో దాదాగిరి చేస్తు న్నారా అని ప్రశ్నించారు. సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను వదిలిపెట్టబోమని రాహుల్ అనడం సరికాదన్నారు. దమ్ముంటే ఎన్నికల్లో గెలవాలని కిషన్ రెడ్డి సవాల్ విసిరారు.దేశంలో ఓట్ చోరీ జరగలేదని, చోరులకు ప్రజలు ఎప్పుడూ ఓటు వేయరని కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. 'సర్(ఫ్రా×=)'తో సంబంధం లేకుండానే గతంలో బీజేపీ ఘన విజయం సాధించిందని గుర్తుచేశారు. ఇదే సమయంలో జాతీయ భద్రతా సలహాదారు (చీఫా) అజిత్ ధోవల్‌ను రాజకీయాల్లోకి లాగడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. దేశ యువత హృదయాల్లో ధోవల్‌కు ప్రత్యేక స్థానం ఉందని, ఆయన పేరు చెబితేనే పాకిస్థాన్ గుండెల్లో రైళ్లు పరిగెడుతాయని ఆయన తెలిపారు. రాజకీయ లబ్ధి కోసం గొప్ప వ్యక్తులను వివాదాల్లోకి లాగడం కాంగ్రెస్ పార్టీకి తగదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి హితవు పలికారు.

యాదాద్రిలో ఘోర ప్రమాదం..

సిలిండర్లు పేలి కార్మికుడి మృతి

యాదాద్రి భువనగిరి, అక్టోబర్ 16: జిల్లాలో తీవ్ర విషాదకర ఘటన చోటుచేసుకుంది. దండుమల్కాపురం పారిశ్రామిక వాడలోని ఓ పరిశ్రమలో ఆక్సిజన్ సిలిండర్లు పేలడంతో భారీ ప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో ఓ కార్మికుడు ప్రాణాలు కోల్పోగా.. మరో కార్మికుడు తీవ్రంగా గాయపడ్డాడు. సిలిండర్లు ఒక్కసారిగా పేలడంతో పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులు భయాందోళనలకు గురయ్యారు. పేలుడు ధాటికి అక్కడి పరిస్థితి ఒక్కసారిగా భీతావహంగా మారింది. ప్రమాదంలో గాయపడిన కార్మికుడిని వెంటనే ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. అతడి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. ఈ ఘటనతో పారిశ్రామికవాడలో విషాదఛాయలు అలముకున్నాయి. మృతిచెందిన కార్మికుడి కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు.

ఎల్‌నినోపై సినీ పరిశ్రమ నుంచి సపోర్ట్ చేసేందుకు సిద్ధం: నాగార్జున



హైదరాబాద్, అక్టోబర్ 16: సూపర్ ఎల్‌నినో అనే ప్రకృతి వైపరీత్యాన్ని ఎదుర్కోవడంలో సామాన్య ప్రజల నుంచి పారిశ్రా మిక వేత్తల వరకు సహకరించాలని ముఖ్యమంత్రి ఇచ్చిన పిలుపుపై సినీ హీరో అక్కినేని నాగార్జున స్పందించారు.'ప్రపంచ దేశాలపై ఎల్‌నినో ప్రభావం తీవ్రంగా ఉంది. ఇది ఎప్పటివరకు ఉంటుందో తెలియదు. రాబోయే కాలంలో ఈ ఎల్‌నినో ప్రభావం ప్రమాదకర స్థాయిలో ఉండనుంది. ఈ గడ్డు పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వానికి ప్రజలందరూ సహకరించాలి. సినీ పరిశ్రమ వైపు నుంచి మా సహకారం ఎల్లప్పుడూ ఉంటుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపు మేరకు.. ఎల్‌నినో ప్రభావం తగ్గేవరకు.. ప్రభుత్వానికి సినీ పరిశ్రమ తోడ్పాటును అందిస్తుంది' అని నాగార్జున పేర్కొన్నారు.

ఆన్‌లైన్ ట్రేడింగ్ పేరుతో మహిళకు రూ.37.40 లక్షల టోకరా.. నలుగురి అరెస్ట్



హైదరాబాద్, అక్టోబర్ 16: అధిక లాభాల ఆశ చూపించి ఆన్‌లైన్ ట్రేడింగ్ ద్వారా ఓ మహిళ నుంచి భారీ మొత్తంలో డబ్బులు వసూలు చేసిన కేసులో హైదరాబాద్ సైబర్ క్రైం పోలీసులు నలుగురు నింది తులను అరెస్ట్ చేశారు. పోలీసుల కథనం మేరకు.. ఆన్‌లైన్ ట్రేడింగ్ ద్వారా అధిక మొత్తంలో లాభాలు వస్తాయని ఆశ చూపించిన కొందరు దుండగులు.. ఓ మహిళ నుంచి రూ.37.40 లక్షలు వసూలు చేసి మోసానికి పాల్పడ్డారు. మహిళ ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేపట్టిన పోలీసులు నలుగురు నిందితులను అరెస్ట్ చేశారు. వారి నుంచి మ్యూల్ బ్యాంకు ఖాతాలు, సిమ్‌కార్డులు, 9 మొబైల్ ఫోన్లు, 10 డెబిట్, క్రెడిట్ కార్డులు, 8 చెక్‌బుక్కులను స్వాధీనం చేసుకున్నారు. ఒక్కో మ్యూల్ ఖాతాపై రూ.10 వేల కమీషన్ ఆశ చూపించి.. సైబర్ నేరగాళ్లకు వీటిని అందిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. దేశవ్యాప్తంగా ఈ ముఠాపై 54 కేసులు నమోదైనట్లు తెలిపారు. ఈ మొత్తం కేసులలో సుమారు రూ. 10 కోట్ల మోసపూరిత లావాదేవీలకు పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు.

శ్మశానవాటికలో వ్యభిచారం కేంద్రం

షాక్‌కు గురైన స్థానికులు

హైదరాబాద్, అక్టోబర్ 16: శ్మశానవాటికలోనే వ్యభిచార కార్యకలాపాలు నడపడం వెలుగులోకి వచ్చింది. సాధారణంగా ఇలాంటి ప్రదేశాల్లో ఎలాంటి అనుమానం రాదని భావించి, ఒక మహిళ దాన్ని వ్యభిచార కేంద్రంగా మలిచిన ఘటన బేగంపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో బయటపడింది.బేగంపేట శ్యాంలాల్ బిల్డింగ్స్ సమీపంలోని ధనియాలగుట్ట శ్మశానవా టికలోని ఓ గదిని వ్యభిచార కేంద్రంగా మార్చినట్లు పోలీసులు గుర్తించారు. విశ్వసనీయ సమాచారం ఆధారంగా శుక్రవారం పోలీసులు అక్కడ దాడి చేశారు. ఆ సమయంలో ఓ మహిళతో పాటు విటుడిని గదిలో ఉండడాన్ని గుర్తించారు.దర్యాప్తులో మారీ మాధవి (39) అనే మహిళే ఈ వ్యభిచార గృహ నిర్వాహకురాలని పోలీసులు తెలిపారు. ఆమె వేర్వేరు ప్రాంతాల నుండి యువతులను తీసుకువచ్చి, విటులకు సమాచారం అందించి రప్పిస్తోందని మాధవి విచారణలో ఒప్పుకుంది.ఈ క్రమంలో నిర్వాహకురాలు మాధవితో పాటు, అక్కడ ఉన్న మహిళను, బాలానగర్‌కు చెందిన సివిల్ కాంట్ర

బలగం TV BALAGAM

balagamtv100@gmail.com

సీఎం రేవంత్ రెడ్డిపై కేటీఆర్ ఫైర్

- దమ్ముంటే సిట్టింగ్ జడ్జితో విచారణకు ఆదేశించు..
- కమీషన్ల కోసమే సింగరేణిలో ఉత్పత్తి తగ్గింపు..

హైదరాబాద్, అక్టోబర్ 16: సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫైర్ అయ్యారు. వరంగల్ జిల్లా నర్సంపేట నియోజర్గ బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ అర్ కీలక వ్యాఖ్యలు చేశారు. సింగరేణి నిండా కుంభకోణాలు ఉన్నాయి అని నేను చెప్పిన. కాంగ్రెస్ చేసిన కుంభకోణాలని ప్రజల ముందు పెడితే రేవంత్ రెడ్డి నిన్న అడ్డగోలుగా మాట్లాడిండు. నువ్వు ఉత్తరం రాస్తే నేను విచారణకు ఆదేశిస్తా అన్నాడు. ఎమీడియా ముందు మాట్లాడుడు కాదు, దమ్ముంటే సింగరేణి కుంభకోణం పైన ప్రతిపాదిత విదేశీ బొగ్గు కొనుగోళ్లపైన విచారణ సిట్టింగ్ జడ్జితో చేయించాలని రేవంత్ రెడ్డికి కేటీఆర్ సవాల్ విసిరారు.బొగ్గు అంశంలోనే కాదు, దమ్ముంటే నువ్వు చేసిన అక్రమాలపై కూడా సిట్టింగ్ జడ్జితో విచారణకి ఆదేశించు. నీ బామ్మర్ది సింగరేణిలో కొల్లగొట్టిన 10వేల కోట్ల కుంభకోణంపై విచారణ వెయ్యి. సింగరేణిలో నువ్వు చేసిన సోలార్ పవర్ కుంభకోణం బయటపెడతానని పేర్కొన్నారు. సింగరేణిని బొందపెట్టి ఇప్పుడు 70 మిలియన్ మెట్రిక్ టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసిన సింగరేణిని కాదని విదేశీ బొగ్గు తేవడానికి కుట్ర చేస్తున్నాడని ఆరోపించారు. గతంలో రాష్ట్రంలో 24 గంటల పాటు కరెంట్ పోకుండా అండగా నిలబడింది సింగరేణి.ఇప్పుడు అదే సింగరేణిని రేవంత్ రెడ్డి బద్నాం చేస్తున్నాడని మండిపడ్డారు. సంక్షోభంలోకి నెట్టిన తర్వాత ఇప్పుడు ముఖ్యమంత్రి బొగ్గు తేవాలి, కరెంట్ కొనాలి అని అంతా ఆగమైనంక చెబుతున్నాడు. సింగరేణి బొగ్గు వద్దు, భారతదేశంలో ఉండే బొగ్గు వద్దు అని అంటున్న ముఖ్యమంత్రి విదేశీ బొగ్గు కావాలి అంటున్నాడు. ఆస్ట్రేలియా నుంచి బొగ్గు కొంటే కమీషన్లు వస్తాయి. సింగరేణిలో రూ.3,800కి టన్నుకి దొరికే బొగ్గు, విదేశాలలో అయితే 10, 12 వేలు వస్తాయి కాబట్టి అక్కడ కమీషన్లు కొట్టడం కోసమే ఈ కుట్ర చేస్తున్నాడని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి ఈఎంఐ ముఖ్యమంత్రి..ఈఎంఐ కట్టుకుంటే ఈయన పదవి పోతుంది కాబట్టే ఇప్పుడు బొగ్గు కుంభకోణంతోని స్కామ్ కుంభకోణం స్కామ్ చేసి ముడుపులు కట్టేందుకు ప్రయత్నం చేస్తున్నాడని ఎద్దే చేశారు.కాంగ్రెస్ కి కట్టే ఈఎంఐల కోసమే ఇక్కడ ఏఐసీసీ జనరల్ సెక్రటరీ ఉన్నాడు. ఈ రికవరీ ఏజెంట్ లాంటి ఈ ఏఐసీసీ జనరల్ సెక్రటరీ రేవంత్ రెడ్డి కమీషన్లు కట్టకుంటే ఆయన పదవిని గుంజి పడేస్తాడు. రేవంత్ రెడ్డి పదవి రెన్యువల్ కాదు. రేవంత్ రెడ్డి అడ్డగోలు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి ఇప్పుడు అందరిని మోసం చేస్తున్నాడని విమర్శించారు.సింగరేణి భుజం మీద తుపాకి పెట్టి టెండర్లు, కమీషన్ల లెక్కలు వేసుకుంటున్నాడు. సింగరేణిలో ఉత్పత్తి తగ్గించిండు. అందుకే ఈరోజు కరెంట్ ఉత్పత్తి కేంద్రాల దగ్గర బొగ్గు లేదు. సింగరేణికి 60వేల కోట్ల బాకీలు పెండింగ్ లో పెట్టి బొగ్గు ఇవ్వడం లేదని బద్నాం చేస్తున్నడని తెలిపారు. ఒకనాడు 24 గంటల కరెంట్ వచ్చిన తెలంగాణలో ఇప్పుడు కరెంట్ ఎందుకు లేదు? కరెంట్ కొనుగోలు కోసం ఛత్తీస్ గఢ్ తో ఒప్పందం చేసుకుంటే అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంతో చేసుకున్న ఒప్పందాన్ని కుంభకోణం అన్నాడు.ఇప్పుడేమో కొందామంటే కరెంట్ లేదు అని చెబుతున్నాడు. 3 రూపాయల 90 పైసలకు అప్పుడు మేము కొంటే కుంభకోణం అయితే, ఇప్పుడు 15 రూపాయలు పెట్టి కొనాలని చూస్తున్న కాంగ్రెస్ తీరుని ఏమనాలి?అని ప్రశించారు. కరెంట్ కొనుగోళ్లపైన కుంభకోణం అంటూ ఒక కమీషన్ వేసిండు. బద్నాం చేసినికి కుట్ర చేసిండని పేర్కొన్నారు. రాష్ట్రంలో 30 లక్షల కరెంట్ పంపు సెట్లు ఉన్నాయి. సాగునీటి ప్రాజెక్టులకి కరెంట్ కావాలి. రైతులకు కరెంట్ ఇయ్యాలి. అందుకే ఆనాడు అన్ని ప్రయత్నాలు చేసి 24 గంటల కరెంట్ ఇచ్చాము. కానీ కాంగ్రెస్ రాగానే కరెంట్ కోతలు మొదలయ్యాయన్నారు. రేవంత్ రెడ్డి 1000 టీఎంసీల నీళ్లను సముద్రంలో వదిలిపెట్టిండు. ఇప్పటిదాకా సాగునీటి పైన, కరువు పరిస్థితుల పైన స్పందించకుండా కాలం వెళ్లిపోయాక ఇప్పుడు నాటకాలు చేస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఆరు నెలల ముందే కాళేశ్వరం నుంచి నీళ్లు ఎత్తిపోయాలని మా పార్టీ తరఫున విజ్ఞప్తి చేశాము. కాళేశ్వరం ప్రాజెక్టులో వృథాగా కిందికి పోతున్న నీళ్లను అక్కడిదాకా పర్యటించి ప్రభుత్వానికి ప్రజలకు చూపించాము. కానీ కాళేశ్వరం ప్రాజెక్టును ఉపయోగిస్తే ఇన్ని సంవత్సరాలు తాను చేసిన దొంగమాటలు ప్రజలకు ముందు తేలిపోతుందని రేవంత్ రెడ్డి నీళ్లు ఎత్తిపోయలేదని విమర్శించారు. నీళ్లు ఎత్తిపోయకుండా ఇప్పుడు ఎల్-నీనో పేరుతో చేతులెత్తేసిండు. కన్నెపల్లి పంప్ హౌస్ నుంచి నీళ్లు ఎత్తమంటే రేవంత్ రెడ్డి ఎత్తలేదు. ఉన్న నీళ్లు కిందికి పోయాయి. రాష్ట్రంలో ఉన్న పంటలు ఎండిపోతు న్నాయి, తాగునీటికి సాగునీటికి కొరత మొదలయ్యిం దని ఆవేదన వ్యక్తం చేశారు. కానీ ఆంధ్రాలో అక్కడ ముఖ్య మంత్రి జలపండగ చేస్తున్నాడు. 700 కిలోమీటర్ల దూరంలో ఉన్న కుప్పం దాకా నీళ్లు తీసుకుపోయిండు. 400 టీఎంసీలను పట్టిసీమ పంపుతో ఎత్తిపోస్తు న్నాడు. పోతిరెడ్డిపాడు నుంచి మొదలుకొని ఆంధ్రాకి అన్ని ప్రాజెక్టులో నీళ్లు నింపుకున్నారు. ఆంధ్రాలో 700 కిలోమీటర్ల కిందిదాకా నీళ్లు తీసుకుపోతే 70 కిలోమీటర్ల దూరమున్న మహబూబ్‌నగర్ కి కూడా నీళ్లు తీసుకోపోలేకపోతున్నాడని మండిపడ్డారు. ఆంధ్రలో జల పండగ ఎందుకుంటది? తెలంగాణలో కరువు ఎందుకుంటది? అని నిలదీశారు. తెలంగాణ నుంచి పారే నీళ్లతో ఆంధ్రాలో ప్రాజెక్టులు నిండుతున్నాయి. కానీ తెలంగాణలో క్రాప్ హాలిడే అని కాంగ్రెస్ చెబుతుంది. దండం పెట్టి ప్రభుత్వానికి చెబుతున్నా, రైతులు కష్టాల్లో ఉన్నారు, రాష్ట్రం కష్టంలో ఉంది. రాజకీయాలు పక్కన పెట్టి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి వారిని ఆదుకోవాలి అని కోరారు.

సీజేపీ నాయకుల నిర్బంధాన్ని ఖండించిన తమిళనాడు, ఏపీ మాజీ సీఎంలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 16: కామ్రేడ్ జనతా పార్టీ(సీజేపీ) నాయకులు అశుతోష్ రాంకా, సౌరవ్ దాస్‌ల అరెస్టులను తమిళనాడు మాజీ ముఖ్య మంత్రి ఎంకే స్టాలిన్, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వ్యతిరేకించారు.ఇంతవరకు మౌనం పాటించిన తర్వాత వారు మొదటిసారి ఈ విధంగా స్పందించారు.జంతర్ మంతర్ వద్ద అక్టోబర్ 13న నిరసన తెలియజేయడంతో ఐదు రోజుల జ్యుడీషియల్ కస్టడీకి తరలించిన ఆ ఇద్దరు నాయకులకు న్యాయపరంగా సహాయాన్ని అందించడానికి సిద్ధంగా ఉన్నట్లు అక్టోబర్ 15న స్టాలిన్ ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు.ఇలాంటి చర్యలు పూర్తిగా వ్యర్థం అని, ఎంత మంది నిరసనకారులను ప్రభుత్వం నిర్బంధించగలదు, ఎంత మంది యువ గొంతుకలను బీజేపీ అణిచివేయగలదు అని ఆయన ప్రశ్నించారు.ఎంత ఎక్కువ మంది యువకులను జైళ్లో పెడితే, ఎలాంటి రాజకీయ గుర్తింపు లేని సామాన్య పౌరులు మరింత ఎక్కువ సంఖ్యలో వీధుల్లోకి వచ్చి నిజమైన ప్రజా బలం ఏమిటో చూపించగలరని స్టాలిన్ అన్నారు.రాంకా, దాస్‌లకు సంఘీభావాన్ని తెలియజేస్తూ వారికి అవస రమైన అన్ని విధాల న్యాయ సహాయాన్ని అందచేయడానికి ద్రావిడ మున్నేత్ర కజగం(డీఎంకే) సిద్ధంగా ఉందని చెప్పారు.జగన్మోహన్ రెడ్డి ఖండన..యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ(వైఎస్సార్సీపీ) వ్యవ స్థాపక అధ్యక్షుడు కూడా అయిన జగన్మోహన్ రెడ్డి సీజేపీ నాయకుల అరెస్టులను ఖండించారు.ఇలాంటి చర్యలు పరిస్థితులను మరింత జటిలం చేస్తాయే తప్ప ఎస్ఐఆర్ ప్రక్రియపై ఏర్పడిన వివాదాన్ని పరిష్క రించలేవని సామాజిక మాధ్యమం ద్వారా ఆయన అభిప్రాయపడ్డారు. ఎన్నికల ప్రక్రియ పట్ల విశ్వాసాన్ని పునరుద్ధరిం చాలని ఆయన రాశా రు. దాస్ రాంకాల అరెస్టులు దేనిని పరిష్కరిం చలేవు, అది కేవలం పరిస్థితిని మరింత జటిలం చేస్తుంది, వారికి నా సంఘీభావం అంటూ జగన్మోహన్ రెడ్డి రాశారు. లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ అరెస్టులపై ప్రభుత్వాన్ని నిలదీసిన ఒక్క రోజు తర్వాత స్టాలిన్, రెడ్డిల స్పందనలు వచ్చాయి. పర్యవేక్షించే తీరుపై ప్రతిపక్ష, రాజకీయ నాయకుల ప్రకటనలు సర్వత్రా విమర్శలకు ఊపునిస్తున్నాయి.

అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలి

జిల్లా కలెక్టర్ అంకిత్



ఇల్లెందు, అక్టోబర్ 16 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని, భూ రీ సర్వే పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా పారదర్శకంగా, కచ్చితత్వంతో విధులు నిర్వహిం చాలని సూచించారు. శుక్రవారం ఇల్లెందు ప్రాంతంలో పర్యటించిన కలెక్టర్ ఓటరు నమోదు ప్రత్యేక శిబిరాలు, మామిడి గుండాలలో భూ రీ సర్వే పనులు, జీఓ నం. 76 కింద సింగరేణి భూముల క్రమబద్ధీకరణ దరఖాస్తులకు సంబంధించి చేపట్టిన క్షేత్రస్థాయి సర్వేను పరిశీలించారు. రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా అక్టోబర్ 15, 16 తేదీల్లో నిర్వహిస్తున్న ప్రత్యేక ఓటరు నమోదు శిబిరాల్లో భాగంగా ఇల్లందులోని సింగరేణి హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను కలెక్టర్ తనిఖీ చేశారు. నూతన ఓటరు నమోదు కోసం ఫారం–6 ద్వారా స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి, నమోదు ప్రక్రియ పురోగతిని బూత్ స్థాయి అధికారులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఇల్లెందు మండలం మామిడి గుండాలలో నిర్వహిస్తున్న భూ రీ సర్వే పనులను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సర్వే పురోగతి, భూముల విస్తీర్ణం, గతంలో జారీ చేసిన పట్టాలు, భూ రికార్డులు, సరిహద్దుల నిర్ధారణకు సంబంధించిన వివరాలను సర్వే సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. గ్రామ పరిధిలోని భూములకు సంబంధించి పాత రికార్డులు, మ్యాప్‌లను పరిశీలించి, గతంలో పట్టాలు జారీ చేసిన భూముల సరిహద్దులను స్పష్టంగా నిర్ధారించాలని సూచించారు. అటవీ, రెవెన్యూ భూముల హద్దుల విషయంలో సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టాలని ఆదేశించారు. ప్రభుత్వ భూములు, అసైన్డ్ భూములు, సంబంధించిన వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి రికార్డుల్లో నమోదు చేయాలని తెలిపారు. బోటి గుంపులో మొత్తం 4,733 ఎకరాల భూమి ఉన్నట్లు, గ్రామ పరిధిలోని 130వ సర్వే నంబరులో సుమారు 4,200 ఎకరాల విస్తీర్ణం ఉన్నట్లు సర్వే సిబ్బంది కలెక్టర్‌కు వివరించారు. భూ సరిహద్దుల నిర్ధారణలో ఎలాంటి గందరగోళానికి తావులేకుండా రికార్డుల ఆధారంగా సర్వే నిర్వహించి, నెల రోజుల్లోగా పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.కలెక్టర్ క్షేత్రస్థాయి పర్యటన సందర్భంగా ఎంపీడీవో, ఏపీఎం అందుబాటులో లేకపోవడంపై ఆయన అసహనం వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులకు మెమోలు జారీ చేయాలని ఆదేశించారు. ఇల్లెందు మున్సిపాలిటీ పరిధిలో జీఓ నం. 76 కింద సింగరేణి భూముల క్రమబద్ధీకరణ కోసం దరఖాస్తు చేసుకున్న వారి స్థలాల పరిశీలనకు సంబంధించి నిర్వహిస్తున్న క్షేత్రస్థాయి సర్వేను కూడా కలెక్టర్ పరిశీలించారు. సర్వే నిర్వహణ తీరును, స్థలాల వాస్తవ పరిస్థితులను, దరఖాస్తుదారుల వివరాల నమోదు ప్రక్రియను సమీక్షించారు. స్థలాల విస్తీర్ణం, సరిహద్దులు, వినియోగం తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి వాస్తవ వివరాలను కచ్చితంగా నమోదు చేయాలని తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాలు, నిబంధనలకు అనుగుణంగా ప్రతి దరఖాస్తును పారదర్శకంగా పరిశీలించాలని, సర్వేలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో సేకరించిన వివరాలను సంబంధిత రికార్డులతో ధ్రువీకరించి, తదుపరి ప్రక్రియను నిబంధనల మేరకు చేపట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కాశీరాం, జిపిఓ లక్ష్మీకాంత్, మామిడి గుండాల సర్పంచ్ ఎట్టి రమణ మరియు వివిధ శాఖలకు చెందిన అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

43మంది జర్నలిస్టులను నిర్బంధించిన ఢిల్లీ పోలీసులు

సిపిజె నివేదిక



న్యూఢిల్లీ, అక్టోబర్ 16: సిఇసి జ్ఞానేష్ కుమార్‌కి వ్యతిరేకంగా ఈనెల 10,11 తేదీల్లో యువత చేపట్టిన నిరసనలను రిపోర్ట్ చేస్తున్న సుమారు 43 మంది జర్నలిస్టులను నిర్బంధించారు. పలువురు జర్నలిస్టులపై దాడి జరిగినట్లు జర్నలిస్టుల రక్షణ కమిటీ (సిపిజె) వెల్లడిం చింది. సిపిజె శుక్రవారం ఒక నివేదికను విడుదల చేసింది. దేశరాజధాని ఢిల్లీతో పాటు అహ్మదాబాద్, పూణెలలో జర్నలిస్టుల అరెస్టులు జరిగాయని పేర్కొంది. వార్తా కథ నాలు, ప్రత్యక్ష ఇంటర్వ్యూలు, అలాగే ఎడిటర్లు, జర్నలిస్టులు, వారి వార్తా సంస్థలు సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన , ధృవీకరించిన సమాచారం ఆధారంగా ఈ విషయాన్ని వెల్లడించింది. న్యూఢిల్లీలో, రెండు రోజుల వ్యవధిలో కనీసం 39 మంది పాత్రికేయులను అదుపులోకి తీసుకున్నారని సిజెపి తెలిపింది. అహ్మదాబాద్‌లో ఆల్ట్ న్యూస్ కరస్పాండెంట్ కింజాల్, స్క్రోల్స్ కి చెందిన దివ్య ఆశ్లేషా సహా ఇతర నగరాల్లో ఆందోళనకు సంఘీభావం ప్రకటించిన మరో నలుగురు జర్నలిస్టులను పోలీసులు నిర్బంధించినట్లు తెలిపింది. అక్టోబర్ 11న ముంబయిలోని శివాజీ పార్క్ నుండి క్వింట్ కి చెందిన స్వాతి చోప్రా, మోహిత్ మన్వానిలను అరెస్టు చేసినట్లు ప్రకటించింది.11న సుప్రీంకోర్టులో హామీ ఇచ్చిన తర్వాత కూడా జర్నలిస్టుల నిర్బంధం కొనసాగిందని సిజెపి పేర్కొంది. అధికారులు ఐదు ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నారని, ఫుటేజీ తొలగించాలని ఒక జర్నలిస్టుపై ఒత్తిడి తీసుకువచ్చారని తెలిపింది. మరికొందరిని 65 కి.మీ దూరంలో ఉన్న నిర్బంధ కేంద్రాలకు తర లించిందని వెల్లడించింది. ఐదుగురు జర్నలిస్టులపై పోలీసులు దాడి చేశారని తెలిపింది. స్క్రోల్, బిజినెస్ స్టాంటర్డ్స్, న్యూస్ లాండ్రీ, ఇండియా టుడే వంటి పత్రికలకు చెందిన వారితో పాటు పలువురు స్వతంత్ర జర్నలిస్టులను పోలీసులు తాత్కాలికంగా నిర్బంధించారు.

ఢిల్లీ పోలీసుల చర్యలను ఖండించిన ప్రముఖ పాత్రికేయులు ఎన్.రామ్

ఢిల్లీ పోలీసుల క్రూరమైన చర్యలను ఖండించాలని ది హిందూ పబ్లిషింగ్ గ్రూప్ డైరెక్టర్ ఎన్.రామ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. నిర్బంధానికి, దాడులకు గురైన జర్నలిస్టులకు సంఘీభావం ప్రకటించాలని ఎక్స్ పోస్ట్‌లో కోరారు. చట్టాన్ని ఉల్లంఘించి, జర్నలిస్టులపై దాడులకు దిగిన యూనిఫాంలో ఉన్న నిందితులను కోర్టు ఎదుట నిలబెట్టాలని పిలుపునిచ్చారు.

తెలంగాణ మెడికల్ కాలేజీలకు కేంద్రం వరం..

ఏకంగా రూ.379 కోట్లు!



హైదరాబాద్, అక్టోబర్ 16: తెలంగాణా రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం మరో వరం ప్రకటించింది. తెలంగాణా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వైద్య రంగానికి పెద్ద పీట వేస్తుంది. ఈ క్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల లోనూ మెడికల్ కళాశాలల ఏర్పాటు జరిగింది. దీంతో రాష్ట్రంలో మెడికల్ సీట్లు భారీగా పెరి గాయి. ఈ క్రమంలో కేంద్రం ప్రభుత్వ వైద్య కళాశాలలు, వాటి అనుబంధ ఆస్పత్రుల అభి వృద్ధికి కావాల్సిన సాయం అందించనున్నట్టు వెల్లడించింది. తెలంగాణలోని ప్రభుత్వ వైద్య కళాశాలలు, వాటి అనుబంధ ఆసుపత్రుల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం భారీగా నిధులు మంజూరు చేసింది. గత రెండేళ్లలో 26 ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో 465 పీజీ సీట్లు పెరిగిన నేపథ్యం లో సెంట్రల్లీ స్పాన్సర్డ్ స్కీమ్ కింద రూ.379.29 కోట్లు ఇచ్చేందుకు కేంద్ర ఆరోగ్యశాఖ అనుమతి ఇచ్చింది. ఈ విషయాన్ని గురువారం రాష్ట్ర ఆరోగ్యశాఖ కార్యదర్శికి లేఖ ద్వారా తెలియజేశారు.ఒక్కో అదనపు పీజీ సీటుకు సగటున రూ.81.57 లక్షల చొప్పున కేంద్రం నిధులు అందించనుంది. రాష్ట్ర ప్రభు త్వం తన వంతుగా మరో రూ.253 కోట్లు జోడించి మొత్తం రూ.632 కోట్లతో కాలేజీలు, హాస్పిటళ్లలో మౌలిక సదుపాయాలు మెరుగుపరచ నుంది. ఈ నిధులు తరగతి గదు లు, ల్యాబ్‌లు, హాస్పిటల్ వార్డులు, పరికరాలు వంటి అవసరాలకు ఉపయోగపడ తాయి. అద నంగా ఈ ఏడాది ఆదిలాబాద్ రిమ్స్, నిజామాబాద్, మహబూబ్‌నగర్, సిద్ధిపేట ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో కలిపి 110 ఎంబీబీఎస్ సీట్లు పెరిగాయి. నేషనల్ మెడికల్ కమిషన్ (ఎన్ఎంసీ) ఈ పెంపునకు అనుమతి ఇచ్చిం ది. ఈ నాలుగు కాలేజీలు, వాటి అనుబంధ ఆసు పత్రుల్లో సౌకర్యాలు మెరుగుపరిచేం దుకు రూ.108 కోట్లతో పనులు చేపట్టనుండగా, అం దులోరూ.64 కోట్లు కేంద్రం భరిస్తుంది. రాష్ట్రం లో వైద్య విద్యకు మరింత బలం చేకూర్చే ఈ నిర్ణయం విద్యార్థులకు, రోగులకు ఒకేసారి ప్ర యోజనం చేకూరుస్తుంది. పీజీ సీట్లు పెరగడం వల్ల నైపుణ్యం గల వైద్యుల సంఖ్య పెరుగు తుంది. అదే సమయంలో హాస్పిటళ్లలో సేవలు మెరుగవుతాయి. ప్రభుత్వం ఈ నిధులను సకాలంలో ఉపయో గించి మౌలిక సదుపాయా లనువేగంగా అభివృద్ధి చేయాలని ఆశిస్తున్నారు.

ఎల్‌నినోపై రేవంత్ మాస్టర్ ప్లాన్..

దసరా తర్వాత అఖిలపక్ష భేటీ, సాయం కోసం ఢిల్లీకి!



హైదరాబాద్, అక్టోబర్ 16: ఎల్‌నినో ప్రభావం తెలంగాణా రాష్ట్రంపై దారుణంగా ఉండబోతోంది. దీంతో ఎల్ నినో పరిస్థితులను ఎదుర్కోవటానికి ప్రభుత్వం సిద్ధమైంది. ఎల్ నినో పరిస్థితులను ఎదుర్కోవటానికి ఏం చెయ్యాలి అన్న అంశంపై అఖిల పక్ష సమావేశం నిర్వహించి, కేంద్రాన్ని సాయం కోరాలని భావిస్తున్నారు తెలంగాణా సీఎం రేవంత్ రెడ్డి.తాజాగా సచివాలయంలో మంత్రులు, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన సీఎం రేవంత్ తెలంగాణలో తీవ్రమైన నీటి, విద్యుత్ సంక్షోభం ఏర్పడుతోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు. రైతులు ఒక సీజన్ పంట, ముఖ్యంగా వరి వేయకుండా వాయిదా వేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. తాగునీటిని ప్రాధాన్యం ఇవ్వాలని, సాగుకు నీరు సరిపోదని స్పష్టం చేశారు.ప్రస్తుతం రిజర్వాయర్లలో కేవలం 200 టీఎంసీల నీరు మాత్రమే ఉందని, గతేడాది ఇదే సమయానికి 462 టీఎంసీలు ఉండేవని తెలిపారు. 24 వేల గ్రామాలకు తాగునీరు అందించాల్సి ఉండటంతో నీటిని పొదుపుగా వాడాలని కోరారు. విద్యుత్ వినియోగం 20 వేల మెగావాట్లకు చేరుకుందని, గత సంవత్సరాలలో 15 వేల మెగావాట్లు ఉండేదని చెప్పారు.రైతులు తప్పుడు ప్రచారాలు నమ్మి వరి వేస్తే పంటలు ఎండిపోయి పెట్టుబడి నష్టపోయే అవకాశం ఉందని హెచ్చరించారు. ఈ విపత్తు సమయంలో కేంద్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వంతో పాటు రాష్ట్రంలోని ప్రతిపక్ష పార్టీ, ఇతర రాజకీయ పార్టీలు, సంఘాలు, మహిళా, విద్యార్థి సంఘాలు సహకరించాలని సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.ఈ ప్రకృతి విపత్తును జయించడానికి అందరి సహకారం కావాలని ఆయన కోరుతున్నారు. దసరా తర్వాత అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి అన్ని పార్టీల వారి సలహాలు తీసుకుంటామని, నవంబర్‌లో అఖిలపక్ష బృందంతో ఢిల్లీ వెళ్లి ప్రధానమంత్రిని కలిసి తెలంగాణా రాష్ట్రానికి, రైతాంగాన్ని ఆదుకోవటానికి కావాల్సిన సహాయం కోరుతామని తెలిపారు.ఈ క్రమంలో ఎల్ నినో పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించడానికి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నేతృత్వంలో సబ్ కమిటీని ఏర్పాటు చేశారు.సీఎం సలహాదారు కే. రామకృష్ణా రావును నోడల్ అధికారిగా నియమించి, తప్పుడు సమాచారం వ్యాప్తి కాకుండా, ప్రభుత్వం తరఫున ఎప్పటికప్పుడు సమాచారం కోసం టోల్ ఫ్రీ నంబర్‌తో వార్ రూమ్ ఏర్పాటు చేస్తున్నారు. ఉపాధి హామీ పనులు పెంచి భూమిలేని కూలీలను ఆదుకోవాలని సూచించారు. ఈ సంక్షోభాన్ని అధిగమించేందుకు అందరి సహకారం అవసరమని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు.

ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు పక్కా ప్రణాళిక



-రైతులు ప్రత్యామ్నాయ పంటల వైపు మొగ్గు చూపాలి..
- కలెక్టర్ గరిమ అగ్రవాల్

బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:

ఎల్‌నినో ప్రభావంతో నీటి ఎద్దడి తలెత్తే అవకాశం ఉన్నందున అన్ని శాఖల అధికారులు ముందస్తు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. శుక్రవారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో వ్యవసాయ, ఉద్యానవన, నీటిపారుదల, భూగర్భ జలాలు, విద్యుత్, మిషన్ భగీరథ, గ్రామీణాభివృద్ధి తదితర శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ప్రాజెక్టుల్లో నీటిమట్టాలు, భూగర్భ జలాలు తగ్గుతున్న నేపథ్యంలో వ్యవసాయ శాఖ సూచనల మేరకు రైతులు వరి సాగుకు బదులుగా కూరగాయలు, పప్పుధాన్యాలు, నూనెగింజలు, ఆయిల్‌పామ్ వంటి ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని సూచించారు. మండలాల వారీగా నీటి లభ్యతను అంచనా వేసి, అందుకు అనుగుణంగా పంటల సాగుపై కార్యాచరణ రూపొందించాలని వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులను ఆదేశించారు.తెలంగాణ జలసిరి పథకం కింద బోరుబావుల నీటి పునరుద్ధరణ గుంతలు, పొలాల్లో నీటి నిల్వ కుంటలు, మ్యాజిక్ సోక్‌పిట్‌ల నిర్మాణాలను లక్ష్యానికి అనుగుణంగా పూర్తి చేయాలని గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులకు సూచించారు. కూలీలకు నిర్దేశిత లక్ష్యం మేరకు ఉపాధి పనులు కల్పించాలన్నారు.వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా మిషన్ భగీరథ అధికారులు ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని, అవసరమైన యంత్రాలు, ఇతర ఏర్పాట్లు చేసుకోవాలని ఆదేశించారు. మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీల పరిధిలో నీటి సరఫరాను నిరంతరం పర్యవేక్షించాలని, నీటి వృథాను అరికట్టేందుకు అన్ని నల్లాలకు ఆన్-ఆఫ్ స్విచ్‌లు ఏర్పాటు చేయాలని పశుగ్రాసం పెంపకానికి అవసరమైన విత్తనాలను ముందుగానే సిద్ధం చేసుకోవాలన్నారు.ప్రస్తుత, భవిష్యత్తు వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని, అవసరమైన వైద్య సేవలు, మందులు అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు.

ఈ సమావేశంలో ప్రొబేషనరీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, ముఖ్య ప్రణాళిక అధికారి సంపత్, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి శ్రీధర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఏంజెలా ఆల్ఫ్రెడ్, మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, లోకేష్, జిల్లా పంచాయతీ అధికారి వీరభద్రయ్య, పంచాయతీరాజ్ ఈఈ సుదర్శన్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

వేములవాడలో 80 అడుగుల రోడ్డు పనులు వేగవంతం చేయాలి

-నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి
-కలెక్టర్ గరిమ అగ్రవాల్

బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:

వేములవాడ పట్టణంలోని మూలవాగు బ్రిడ్జి నుంచి శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం వరకు చేపడుతున్న 80 అడుగుల రోడ్డు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధికారులను ఆదేశించారు.వేములవాడలో వీటీడీఏ ఆధ్వర్యంలో చేపడుతున్న శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం విస్తరణ, అభివృద్ధి పనులు, నిత్యాన్నదాన సత్రం, బద్ది పోచమ్మ ఆలయ నిర్మాణం, 80 అడుగుల రోడ్డు పనుల పురోగతిపై శుక్రవారం సంబంధిత శాఖల అధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి పనులతో పాటు నిత్యాన్నదాన సత్రం నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని సూచించారు. 80 అడుగుల రోడ్డు నిర్మాణానికి సంబంధించి విద్యుత్ టవర్ల ఏర్పాటు పనులను త్వరగా పూర్తి చేసి, రోడ్డు పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. బద్ది పోచమ్మ ఆలయ నిర్మాణాన్ని సకాలంలో పూర్తి చేసేందుకు కార్మికుల సంఖ్యను పెంచాలని అన్నారు .



ఈ సమీక్షలో శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ ఈఓ రమాదేవి, ఆర్ అండ్ బీ ఈఈ భీమ్లానాయక్, మున్సిపల్ కమిషనర్ లోకేష్, ఆలయ ఈఈ రాజేష్, ఎన్‌పీడీసీఎల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



వేములవాడలో ఘనంగా బతుకమ్మ వేడుకలు..

-అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
-స్వయంగా ట్రాక్టర్ నడుపుతూ బతుకమ్మను తెప్ప వద్దకు తీసుకెళ్లిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

బలగం టీవీ, వేములవాడ :

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయంలో అమ్మవారికి రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, బీజేపీ నాయకుడు ప్రతాప రామకృష్ణ, మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, కౌన్సిలర్లు తో కలసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వయంగా ట్రాక్టర్ నడుపుతూ బతుకమ్మను మూలవాగు వద్ద ఏర్పాటు చేసిన తెప్ప దగ్గరకు తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. ప్రకృతిని ఆరాధిస్తూ వివిధ రకాల పూలతో బతుకమ్మను పేర్చి గౌరమ్మను పూజించడం మన సంస్కృతిలో ప్రత్యేకత అని పేర్కొన్నారు. దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన వేములవాడలో బతుకమ్మ వేడుకలకు విశిష్టమైన సంప్రదాయం ఉందన్నారు.

ఇతర ప్రాంతాల్లో తొమ్మిది, పదకొండు రోజులపాటు బతుకమ్మ వేడుకలు నిర్వహిస్తుండగా, వేములవాడలో ఏడు రోజులకే నిమజ్జనం చేయడం ప్రత్యేకతగా నిలుస్తుందని తెలిపారు. వేములవాడ ఆడబిడ్డలు పుట్టింటితోపాటు మెట్టినింటి ప్రాంతాల్లోనూ బతుకమ్మ వేడుకల్లో పాల్గొనే అవకాశం కల్పించేలా సంప్రదాయం కొనసాగుతోందన్నారు.

బతుకమ్మ వేడుకల కోసం మున్సిపల్ ఆధ్వర్యంలో సుమారు రూ.34 లక్షలతో ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. మూలవాగు వద్ద నిర్మించిన బతుకమ్మ తెప్ప దగ్గర బతుకమ్మ ప్రతిమను ప్రతిష్ఠించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. పట్టణంలోని అన్ని వార్డుల మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా విద్యుత్ దీపాలు, పారిశుద్ధ్యం, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించామని అన్నారు .గత పది రోజులుగా మున్సిపల్ ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేశారని తెలిపారు. పట్టణ మహిళలందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

రైతులకు నీళ్లు, కరెంట్ ఇవ్వడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

పంటలు ఎండితే రైతులతో కలిసి ఆందోళన చేస్తాం.
-బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య

బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:

రైతులకు సాగునీరు, విద్యుత్ సరఫరా చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య అన్నారు . సిరిసిల్లలోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశం లో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆంధ్రప్రదేశ్‌కు నీళ్లు పారిస్తూ తెలంగాణ రైతులకు కన్నీళ్లు మిగిలిస్తున్నారని ఆరోపించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ రైతులకు సాగునీరు, విద్యుత్ అందించి వ్యవసాయాన్ని పండుగలా మార్చారని అన్నారు . ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఇబ్బందులకు గురిచేస్తోందని అన్నారు . యాసంగిలో వరి సాగు చేయవద్దని ముఖ్యమంత్రి చెప్పడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. రైతులు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని క్షమించరని హెచ్చరించారు.

బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి గూడూరి ప్రవీణ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో విద్యుత్ కోతలతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని, రైతుబంధు విషయంలోనూ ప్రభుత్వం మోసం చేసిందని ఆరోపించారు. సరైన ముందుచూపు లేకుండా సాగునీరు అందించలేక యాసంగిలో వరి వేయవద్దని ముఖ్యమంత్రి చెప్పడం సరికాదన్నారు. బొగ్గు గనుల్లో



40 లక్షల మెట్రిక్ టన్నుల బొగ్గు మాయమైందని ఆరోపించారు.

సెస్ చైర్మన్ చిక్కాల రామారావు మాట్లాడుతూ.. సెస్ పరిధిలో విద్యుత్ కోతల కారణంగా పంటలు ఎండిపోతే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. విద్యుత్ సరఫరా లేక రైతులు సాగునీటికి ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రైతులకు నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. పంటలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడితే రైతులతో కలిసి ధర్నాలు, ఆందోళనలు చేపడతామని స్పష్టం చేశారు.

ఈ సమావేశంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, మున్సిపల్ వైస్ చైర్మన్ దార్ల సందీప్, న్యాలకొండ రాఘవరెడ్డి, మ్యాన రవి, గజాభింకర్ రాజన్న, కౌన్సిలర్లు బాలు, నాగరాజు, సంపత్, శ్రీకాంత్‌రావు, అమర్‌రావు, మీసాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు

తప్పు చేసినట్లు తేలితే శాఖాపరమైన చర్యలు

-గంభీరావుపేట ఎస్ఐ శ్రీకాంత్ ఏఆర్ హెడ్‌క్వార్టర్స్‌కు అటాచ్..
-థర్డ్ డిగ్రీ ఆరోపణలపై డీఎస్పీ స్థాయి అధికారితో విచారణ
- ఎస్పీ మహేష్ బి. గితే

బలగం టీవీ,రాజన్న సిరిసిల్ల:



గంభీరావుపేట ఎస్ఐ శ్రీకాంత్‌పై వచ్చిన థర్డ్ డిగ్రీ ప్రయోగం ఆరోపణల నేపథ్యంలో ఆయనను ఏఆర్ హెడ్‌క్వార్టర్స్‌కు అటాచ్ చేసినట్లు జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఓ ప్రకటన లో తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ మహేష్ బి. గితే మాట్లాడుతూ ఘటనపై విచారణకు వేములవాడ డీఎస్పీ శ్రీనివాసులును విచారణ అధికారిగా నియమించినట్లు తెలిపారు.గంభీరావుపేటకు చెందిన పోతూరి శేఖర్, రాతిపల్లి సంపత్‌లపై కేసు నమోదు చేసి, అక్టోబర్ 13న అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించిన నేపథ్యంలో పోలీస్ స్టేషన్‌లో వారిపై థర్డ్ డిగ్రీ ప్రయోగించారంటూ ఎస్ఐ శ్రీకాంత్‌పై ఆరోపణలు వచ్చాయి. ఈ ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపేందుకు డీఎస్పీ స్థాయి అధికారిని నియమించినట్లు పేర్కొన్నారు.

విచారణ అధికారి సమర్పించే తుది నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. విధుల్లో నిర్లక్ష్యం వహించినా, విచారణలో ఎవరైనా తప్పు చేసినట్లు తేలినా శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

జర్నలిస్టులపై థర్డ్ డిగ్రీ ప్రయోగం అమానుషం.



కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో బాధితులకు పరామర్శించిన. రాజన్న ప్రెస్ క్లబ్ సిరిసిల్ల అధ్యక్షుడు కొంపెల్లి మహేష్.

బలగం టీవీ, సిరిసిల్ల

రాజన్న సిరిసిల్ల జిల్లాలో జర్నలిస్టులపై థర్డ్ డిగ్రీ ప్రయోగించారనే ఆరోపణల నేపథ్యంలో, బాధితులను రాజన్న ప్రెస్ క్లబ్ సిరిసిల్ల అధ్యక్షుడు కొంపెల్లి మహేష్ కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జర్నలిస్టులు పోతురి శేఖర్, రాతిపల్లి సంపత్ లను పరామర్శించారు. బాధితుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, వారికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. బాధితులు ఈనెల 12వ తారీకున జర్నలిస్టులపై జరిగిన సంఘటన చాలా అన్యాయమని బాధితులు నేరళ్ల ఘటన తర్వాత మళ్లీ సిరిసిల్ల జిల్లాలో చోటు చేసుకోవడం, జర్నలిస్టులపై థర్డ్ డిగ్రీ ఉపయోగించడం చాలా అన్యాయమని బాధితులు పేర్కొన్నారు.

రాజన్న ప్రెస్ క్లబ్ సిరిసిల్ల అధ్యక్షుడు కొంపెల్లి మహేష్ మాట్లాడుతూ....ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభంగా భావించే జర్నలిజం రంగంలో పనిచేస్తున్న జర్నలిస్టులపై ఇలాంటి ఘటనలు చోటుచేసుకోవడం ఆందోళనకరమని వారు పేర్కొన్నారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చే జర్నలిస్టుల హక్కులను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వ యంత్రాంగంపై ఉందన్నారు.

జర్నలిస్టులపై దాడులు, వేధింపులు సహించరానివి

విధి నిర్వహణలో ఉన్న జర్నలిస్టులపై దాడులు, వేధింపులు జరిగితే ప్రజాస్వామ్య విలువలకు విఘాతం కలుగుతుందని అని అన్నారు. ఈ ఘటనపై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపి, ఆరోపణలు నిజమని తేలితే బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

బాధిత జర్నలిస్టులకు న్యాయం జరిగే వరకు జర్నలిస్టుల సంఘాలు ఐక్యంగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు. జర్నలిస్టుల భద్రతకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ఆయన కోరారు.

జర్నలిస్టులకు అండగా రాజన్న ప్రెస్ క్లబ్ సిరిసిల్ల.

బాధిత జర్నలిస్టులకు రాజన్న ప్రెస్ క్లబ్ సిరిసిల్ల అండగా ఉంటుందని అధ్యక్షుడు మహేష్ తెలిపారు. జర్నలిస్టులపై జరిగే అన్యాయాలను ప్రశ్నించడంలో, వారి హక్కుల పరిరక్షణలో రాజన్న ప్రెస్ క్లబ్ సిరిసిల్ల ముందుంటుందని స్పష్టం చేశారు.

ప్రజల పక్షాన నిలబడి వార్తలు రాసే జర్నలిస్టులకు రక్షణ కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని ఆయన గుర్తు చేశారు. ఈ ఘటనపై నిష్పక్షపాత విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాలని ఉన్నతాధికారులను రాజన్న ప్రెస్ క్లబ్ సిరిసిల్ల అధ్యక్షుడు కొంపెల్లి మహేష్ కోరారు.

ఆర్థిక పరిస్థితులతో ఎవరూ న్యాయానికి దూరం కావొద్దు..

-ప్రజలకు న్యాయ సేవలపై అవగాహన కల్పించడమే లక్ష్యం..
-లోక్ అదాలత్ సభ్యుడు ఆడెపు వేణు

బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:

ఆర్థిక పరిస్థితులు లేదా ఇతర కారణాల వల్ల ఏ ఒక్కరూ న్యాయానికి దూరం కాకూడదని,భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి న్యాయం పొందే హక్కును కల్పించిందని, ప్రజలకు న్యాయ సేవలను అందుబాటులోకి తీసుకురావడమే న్యాయ సేవాధికార సంస్థల లక్ష్యమని లోక్ అదాలత్ సభ్యుడు, న్యాయవాది ఆడెపు వేణు అన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షురాలు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి.నీరజ ఆదేశాల మేరకు, సీనియర్ సివిల్ జడ్జి, సంస్థ కార్యదర్శి పి.లక్ష్మణాచారి సమన్వయంతో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం కోనరావుపేట మండల కేంద్రంలోని రైతు వేదికతో పాటు వీర్నపల్లి మండలంలోని గర్జనపల్లి, సీతారాంనాయక్ తండా గ్రామాల్లో న్యాయ విజ్ఞాన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆడెపు వేణు మాట్లాడుతూ ప్రజలు తమ న్యాయపరమైన సమస్యల పరిష్కారానికి మధ్యవర్తిత్వం, లోక్ అదాలత్‌లను వినియోగించుకోవాలని సూచించారు. న్యాయ సహాయం అవసరమైన అర్హులు జిల్లా న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించి ఉచిత న్యాయ సహాయం పొందవచ్చని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ హక్కులపై అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమాల్లో లోక్ అదాలత్ సభ్యుడు గుర్రం ఆంజనేయులు, కోనరావుపేట సర్పంచ్ కాశీరాం, వ్యవసాయ అధికారి దుర్గారావు, గర్జనపల్లి సర్పంచ్ బి.రాకేష్ గౌడ్, సీతారాంనాయక్ తండా సర్పంచ్ బి.లత, పారా లీగల్ వాలంటీర్లు దేవేంద్ర, లావణ్యతో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.



జర్నలిస్టులపై దాడిని తీవ్రంగా ఖండించిన తెలంగాణ మాదిగ జర్నలిస్టు ఫోరం..

- పొత్తూరు శేఖర్, సంపత్‌లకు ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు బూర్గుల నాగేందర్‌పరామర్శ..
బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్..
- ఎస్సైని విధుల నుంచి తొలగించాలి..
ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేయాలి..

బలగం టీవీ, కరీంనగర్:

జర్నలిస్టులపై జరిగిన దాడిని తెలంగాణ మాదిగ జర్నలిస్టు ఫోరం తీవ్రంగా ఖండించింది. కరీంనగర్ సివిల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జర్నలిస్టులు పొత్తూరు శేఖర్, సంపత్‌లను ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు బూర్గుల నాగేందర్‌తో పాటు రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు పరామర్శించారు. బాధితుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, వారికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట ఎస్సై శ్రీకాంత్ జర్నలిస్టులు శేఖర్, సంపత్‌లను కరీంనగర్ నుంచి తీసుకెళ్లి పోలీస్‌స్టేషన్‌లో థర్డ్ డిగ్రీ ప్రయోగించారని ఫోరం నాయకులు ఆరోపించారు. వార్తా కథనాల నేపథ్యంలో జర్నలిస్టులపై ఇలాంటి చర్యలకు పాల్పడటం పత్రికా స్వేచ్ఛకు విఘాతం కలిగించే పరిణామమని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చే జర్నలిస్టులపై దాడులు జరగడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని పేర్కొన్నారు.బాధితులను కోర్టులో హాజరుపరిచిన సమయంలో వారి శరీరాలపై ఉన్న గాయాలను న్యాయమూర్తి గమనించి, వారి వాంగ్మూలాన్ని నమోదు చేసుకున్న అనంతరం రిమాండ్‌ను తిరస్కరించి ఆసుపత్రికి పంపించినట్లు ఫోరం నాయకులు తెలిపారు. ప్రస్తుతం శేఖర్, సంపత్‌లు కరీంనగర్ సివిల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని పేర్కొన్నారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని వారు డిమాండ్ చేశారు.



బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి..


జర్నలిస్టులపై దాడికి పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎస్సై శ్రీకాంత్‌ను విధుల నుంచి తొలగించాలని తెలంగాణ మాదిగ జర్నలిస్టు ఫోరం నాయకులు డిమాండ్ చేశారు. బాధితులకు న్యాయం జరిగేలా సంబంధిత అధికారులు తక్షణమే స్పందించాలని కోరారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేసి, చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టులకు రక్షణ కల్పించడంతో పాటు, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం, పోలీసు ఉన్నతాధికారులు తగిన చర్యలు చేపట్టాలని కోరారు. తెలంగాణ మాదిగ జర్నలిస్టు ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొల్లేపాక రాజేష్, రాష్ట్ర గౌరవ సలహాదారులు సుంచు లింగయ్య, ప్రేమ్ కుమార్, రాష్ట్ర కోశాధికారి బొట్ల సదానందం, రాష్ట్ర సహాయ కార్యదర్శి అనిల్, కొట్టేపల్లి గంగరాజు, జిల్లా ఇన్‌చార్జి లంక స్వామి, కే. ఎల్లయ్య, జింక శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు. జర్నలిస్టులపై జరిగిన దాడి ఘటనపై నిష్పక్షపాతంగా విచారణ జరిపి, బాధ్యులుగా తేలిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫోరం నాయకులు మరోసారి స్పష్టం చేశారు.

బీజేపీ ఎస్సీ మోర్చా నూతన జిల్లా కమిటీ సభ్యులకు రెడ్డబోయిన గోపి శుభాకాంక్షలు..

బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:

భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఎస్సీ మోర్చా రాజన్న సిరిసిల్ల జిల్లా నూతన కమిటీకి నియమితులైన సభ్యులందరికీ బీజేపీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి హృదయపూర్వక అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా రెడ్డబోయిన గోపి మాట్లాడుతూ.. గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో బీజేపీ ఆశయాలు, సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ, ఎస్సీ వర్గాల సంక్షేమం, అభివృద్ధి కోసం నూతన కమిటీ సభ్యులు అంకితభావంతో పనిచేయాలని ఆకాంక్షించారు. జిల్లాలో పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడంతో పాటు, ఎస్సీ వర్గాల సమస్యలను గుర్తించి, వారి అభ్యున్నతికి కృషి చేయాలని సూచించారు. పార్టీ నాయకులు, కార్యకర్తల సమన్వయంతో సమష్టిగా పనిచేస్తూ ప్రజలకు మరింత చేరువ కావాలని పేర్కొన్నారు. నూతనంగా నియమితులైన జిల్లా కమిటీ సభ్యులు తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, పార్టీ అభివృద్ధికి మరియు సమాజ సంక్షేమానికి కృషి చేయాలని రెడ్డబోయిన గోపి ఆకాంక్షించారు.



భారతీయ జనతా పార్టీ
ఎస్.సి. మోర్చా
రాజన్న సిరిసిల్ల జిల్లా
ఓడుగుల యాదగిరి
ఎస్.సి. మోర్చా జిల్లా అధ్యక్షులు
భారతీయ జనతా పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా.

BHARATHIYA JANATHA PARTY
S.C. MORCHA
RAJANNA SIRCILLA DISTRICT
H.No. 2-93, Vill: Rajannapeta, Mdl: Yellareddypet, Dist: Rajanna Sircilla - 505 305 (Telangana)
Cell: 9652645913
Date: 16-10-2026

PRESS RELEASE
SC MORCHA - DISTRICT COMMITTEE - 2026
As instructed by Sri. Reddaboina Gopi BJP Rajanna Sircilla District President the SC Morcha District Committee are hereby announced.

S.No.	DESIGNATION	NAME	MANDAL	MOBILE
1	Gaddam Ravi	Vice-President	Yellareddypet	6303379211
2	Banda Devayya	Vice-President	Gambhiraopet	7207008133
3	Pati Sudhakar	Vice-President	Chandurthi	9640636091
4	Kamsani Ramu	Vice-President	Vemulawada Urban	9490525791
5	Meesa Swami	Vice-President	Mustabad	8897874008
6	Motkula Vijay	Vice-President	Medipalli	9701921365
7	Mallaram Tirupati	General Secretary	Vemulawada Rural	9640726711
8	Vantadupula Sudhakar	General Secretary	Sircilla Town	9866408141
9	Tangallapalli Ramulu	Secretary	Konaraopet	9701585669
10	Bairi Bhaskar	Secretary	Veernapalli	8330976510
11	Gasikanti Venkat	Secretary	Rudrangi	8523010394
12	Gajjala Babu	Secretary	Bhimavaram	7208645077
13	Kalleda Naresh	Secretary	Vemulawada Rural	9701823704
14	Reddy Malla Sukhender	Secretary	Tangallapalli	9160088790
15	Sudhamalla Bhanu Prasad	Social Media Convenor	Yellareddipet	6303274712
16	Dhaiya Prashanth	Executive Member	Kathalapur	9573246913
17	Pitla Shiva	Executive Member	Vemulawada Town	9963685711
18	Pendala Balaiah	Executive Member	Gambhiraopet	7207008133
19	Konkati Venu	Executive Member	Tangallapalli	9000288653
20	Cheekatla Praveen	Executive Member	Yellareddipet	6300676981

SC MORCHA DISTRICT PRESIDENT
RAJANNA SIRCILLA

Copy to 1) Sri Reddaboina Gopi , BJP District President
2) Sri Kranthikumar, BJP State SC Morcha President

వెంకటాపూర్ బైపాస్ మూలమలుపు వద్ద రోడ్డు ప్రమాదం

స్కూటీని వెనుక నుంచి ఢీకొట్టిన కారు.. యువతికి తీవ్ర గాయాలు.

మద్యం మత్తులో అతివేగమే ప్రమాదానికి కారణమని స్థానికుల ఆరోపణ.

బలగం టీవీ, ఎల్లారెడ్డిపేట



రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపూర్ బైపాస్ రోడ్డులోని మూలమలుపు వద్ద శుక్రవారం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. స్కూటీపై వెళ్తున్న యువతిని వెనుక నుంచి వేగంగా వచ్చిన కారు ఢీకొట్టడంతో ఆమె తీవ్రంగా గాయపడింది. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు స్పందించి యువతిని ఆసుపత్రికి తరలించేందుకు సహాయపడ్డారు.

సిరిసిల్ల నుంచి తిరిగి వస్తుండగా ప్రమాదం.

స్థానికుల కథనం ప్రకారం.. గర్జనపల్లి గ్రామానికి చెందిన యువతి సిరిసిల్లలో బోరు మోటారు మరమ్మతు చేయించుకుని స్కూటీపై వెంకటాపూర్ బైపాస్ రోడ్డు మీదుగా స్వగ్రామానికి తిరిగి వెళ్తోంది. ఈ క్రమంలో వెంకటాపూర్ మూలమలుపు వద్దకు చేరుకోగానే నారాయణపూర్ గ్రామానికి చెందిన ఓ వ్యక్తి నడుపుతున్న కారు వెనుక నుంచి వచ్చి స్కూటీని బలంగా ఢీకొట్టినట్లు తెలుస్తోంది. ఈ ప్రమాదంలో యువతికి తలకు తీవ్ర గాయాలయ్యాయి.

మద్యం మత్తులో డ్రైవింగ్ చేశాడని ఆరోపణలు.

ప్రమాదం జరిగిన వెంటనే అక్కడికి చేరుకున్న స్థానికులు కారు నడుపుతున్న వ్యక్తి మద్యం మత్తులో ఉన్నాడని, అతివేగమే ప్రమాదానికి కారణమని ఆరోపించారు. బైపాస్ రహదారులపై మూలమలుపుల వద్ద వాహనాలను అతివేగంగా నడపడం ప్రమాదాలకు దారితీస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. అయితే, డ్రైవర్ మద్యం సేవించిన విషయం అధికారికంగా నిర్ధారణ కావాల్సి ఉంది.

ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన యువతిని ఆసుపత్రికి తరలించేందుకు స్థానికులు 108 అంబులెన్స్‌కు ఫోన్ చేసినప్పటికీ, అది అందుబాటులోకి రాలేదని సమాచారం. దీంతో అక్కడే విధుల్లో ఉన్న ఎస్‌బీ హెడ్ కానిస్టేబుల్ దేవరాజు వెంటనే స్పందించారు. ఓ బీజేపీ నాయకుడి వాహనంలో గాయపడిన యువతిని సిరిసిల్ల ఆసుపత్రికి తరలించేందుకు సహకరించినట్లు తెలిసింది. ప్రమాద సమయంలో వేగంగా స్పందించి బాధితురాలిని ఆసుపత్రికి తరలించడంలో సహకరించిన హెడ్ కానిస్టేబుల్ దేవరాజుపై స్థానికులు అభినందనలు వ్యక్తం చేశారు. అదే సమయంలో అత్యవసర పరిస్థితుల్లో 108 అంబులెన్స్ సేవలు అందుబాటులో ఉండేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. వెంకటాపూర్ బైపాస్ మూలమలుపు వద్ద వాహనదారులు అప్రమత్తంగా ఉండాలని, వేగ నియంత్రణ పాటించాలని స్థానికులు సూచిస్తున్నారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు, బాధ్యులపై తీసుకునే చర్యలపై అధికారిక సమాచారం తెలియాల్సి ఉంది.

ఎల్లారెడ్డిపేట మండలంలో ఎక్సైజ్ అధికారుల దాడులు.

గొల్లపల్లిలో అక్రమ మద్యం విక్రయాలపై ప్రత్యేక నిఘా.

38 మద్యం సీసాలు స్వాధీనం.

బలగం టీవీ, ఎల్లారెడ్డిపేట



రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలంలో అక్రమ మద్యం విక్రయాలను అరికట్టేందుకు ఎక్సైజ్ అధికారులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. మండలంలోని గొల్లపల్లి, బొప్పాపూర్, గుండారం, తిమ్మాపూర్, పోతిరెడ్డిపల్లి, హరిదాసునగర్, అగ్రహారం గ్రామాల్లో అక్రమంగా ఐఎంఎఫ్ఎల్ (IMFL) మద్యం విక్రయిస్తున్నారనే సమాచారంతో అధికారులు నిఘా పెంచి దాడులు చేపట్టారు.

ఈ తనిఖీల్లో గొల్లపల్లి గ్రామంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్నట్లు గుర్తించి రెండు కేసులు నమోదు చేసినట్లు సమాచారం. ఈ వ్యవహారంలో ఇద్దరు వ్యక్తులపై కేసులు నమోదు చేసిన అధికారులు, వారి వద్ద నుంచి 180 మిల్లీలీటర్ల పరిమాణం కలిగిన మొత్తం 38 ఐఎంఎఫ్ఎల్ మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు.

అక్రమ మద్యం విక్రయిస్తే చర్యలు తప్పవు

ఎక్సైజ్ సీఐ విజయేందర్ ఆధ్వర్యంలో ఈ దాడులు నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాల్లో అక్రమ మద్యం విక్రయాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. అనుమతులు లేకుండా మద్యం విక్రయించడం, నిబంధనలకు విరుద్ధంగా మద్యం వ్యాపారం నిర్వహించడం వంటి కార్యకలాపాలను అరికట్టేందుకు తనిఖీలు కొనసాగిస్తున్నట్లు అధికారులు తెలిపారు. గ్రామాల్లో అక్రమ మద్యం విక్రయాలపై నిరంతర నిఘా ఉంచి, ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడేవారిపై చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు ఎక్సైజ్ శాఖ చర్యలు చేపడుతోంది. ఈ నేపథ్యంలో మండల ప్రజలు అక్రమ మద్యం విక్రయాలకు సంబంధించిన సమాచారం ఉంటే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచిస్తున్నారు.



జిల్లేడు చెట్టు సినిమా షూటింగ్ ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.

- కనగర్తిలో చిత్రీకరణకు శ్రీకారం చుట్టిన వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

బలగం టీవీ, కోనరావుపేట:

రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం కనగర్తి గ్రామంలో నూతనంగా తెరకెక్కుతున్న జిల్లేడు చెట్టు సినిమా షూటింగ్‌ను రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా చిత్రబృందం సమక్షంలో ఆయన క్లాప్ కొట్టి సినిమా చిత్రీకరణకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా చిత్రబృందానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, సినిమా మంచి విజయాన్ని సాధించాలని ఆకాంక్షించారు. కనగర్తి గ్రామంలో సినిమా షూటింగ్ ప్రారంభం కావడంతో స్థానికంగా ఆసక్తి నెలకొంది. ఈ కార్యక్రమంలో చిత్రబృందం సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.



సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రిలో సాధారణ ప్రసవం..

కవల మగ శిశువులకు జన్మనిచ్చిన మహిళ..

- వైద్య బృందాన్ని అభినందించిన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ బి. ప్రవీణ్ కుమార్.

బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:


రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో శుక్రవారం అరుదైన ఘటన చోటుచేసుకుంది. కరీంనగర్‌లోని జూబ్లీ నగర్‌కు చెందిన ఊర్మిళకు వైద్యులు సాధారణ ప్రసవం నిర్వహించగా, ఇద్దరు మగ శిశువులు జన్మించారు. ప్రసవం అనంతరం తల్లి, ఇద్దరు శిశువులు కలిపి ముగ్గురూ ఆరోగ్యంగా ఉన్నట్లు ఆసుపత్రి అధికారులు తెలిపారు. విజయవంతంగా సాధారణ ప్రసవం నిర్వహించిన గైనకాలజీ ప్రొఫెసర్లు డాక్టర్ సుచేతలక్ష్మి, డాక్టర్ సుగుణ, ప్రసవం నిర్వహించిన డాక్టర్ ప్రతిభతో పాటు నర్సింగ్ ఇన్‌చార్జి ఉమ, నర్సింగ్ అధికారులు మమత, దీపలను ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ బి. ప్రవీణ్ కుమార్ అభినందించారు. వైద్యులు, నర్సింగ్ సిబ్బంది సమన్వయంతో ప్రసవాన్ని విజయవంతంగా నిర్వహించడం పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలకు ఈ ఘటన నిదర్శనంగా నిలిచింది.

రైతుల సంక్షేమం, అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం పెద్దపీట..

- రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

- రైతులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం - గసికంటి ప్రభాకర్ చందుర్తి సింగిల్ విండో అధ్యక్షులు..

బలగం టీవీ, చందుర్తి:



గురువారం చందుర్తి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు గసికంటి ప్రభాకర్ మరియు కార్యవర్గ సభ్యుల అభినందన సభలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులకు ఆర్థిక భరోసా కల్పించడంతో పాటు సాగునీరు, నాణ్యమైన విద్యుత్, పంటలకు గిట్టుబాటు ధర, కొనుగోలు కేంద్రాల ఏర్పాటు వంటి అంశాలకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. వేములవాడ నియోజకవర్గంలో సాగునీటి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ఆది శ్రీనివాస్ తెలిపారు. గతంలో తాను ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రైతుల సమస్యల పరిష్కారం కోసం పాదయాత్రలు చేసి, ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లిన అంశాలను ఇప్పుడు అధికారంలోకి వచ్చిన తర్వాత పరిష్కరించే అవకాశం లభించిందన్నారు. ఎమ్మెల్యే పదవిని హోదాగా కాకుండా ప్రజలకు సేవ చేసే బాధ్యతగా భావిస్తున్నానని ఆది శ్రీనివాస్ అన్నారు. తన రాజకీయ ప్రస్థానం 1995లో ప్రారంభమైందని, జెడ్పీటీసీ సభ్యుడిగా, ఇతర ప్రజాప్రతినిధి బాధ్యతల్లో పనిచేస్తూ ప్రజలకు దగ్గరయ్యానని గుర్తుచేశారు.

రాజకీయాల్లో అందరికీ ఒకేసారి అవకాశాలు కల్పించడం సాధ్యం కాకపోయినా, పార్టీ కోసం పనిచేసిన వారిని గుర్తించి భవిష్యత్తులో తగిన ప్రాధాన్యత కల్పిస్తామని పేర్కొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం, రైతుల సంక్షేమం, నియోజకవర్గ సమగ్ర అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని ఆది శ్రీనివాస్ స్పష్టం చేశారు.

ఈ సందర్భంగా చందుర్తి ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షులు తనపై నమ్మకంతో ఈ అవకాశం కల్పించినందుకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలియజేశారు. రైతులకు గ్రామాల్లో రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు సకాలంలో అందేలా చూసుకుంటానని, పంటల కొనుగోలు విషయంలో వారికి ఇబ్బందులు కలగకుండా తనవంతు బాధ్యత నిర్వర్తిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో చందుర్తి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతన కార్యవర్గ సభ్యులు మరియు నాయకులు, రైతులు పాల్గొన్నారు.

సర్వాయిపల్లి రీ సర్వేలో అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలి..



- అధికారుల పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ పలువురికి చురకలు అంటించిన ఆర్డీఓ శ్రీధర్ బాబు.

బలగం టీవీ, ఎల్లారెడ్డిపేట:

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం సర్వాయిపల్లి లో నిర్వహిస్తున్న భూ రీ సర్వే ప్రక్రియను అధికారులు బాధ్యతాయుతంగా, పారదర్శకంగా చేపట్టాలని RDO శ్రీధర్ బాబు సూచించారు. రీ సర్వే పనుల నిర్వహణలో నిర్లక్ష్యానికి తావులేకుండా, క్షేత్రస్థాయిలో ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి, ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా పనులు పూర్తి చేయాలని స్పష్టం చేశారు.

సర్వాయిపల్లిలో రీ సర్వే పనుల తీరును పరిశీలించిన సందర్భంగా పలువురు అధికారుల పనితీరుపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిసింది. విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహించకుండా, అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలని అధికారులకు చురకలు అంటించారు. ప్రజలకు సంబంధించిన భూ సమస్యల పరిష్కారంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పని పలువురికి చురకలు అంటించారు.

రైతులకు, భూ యజమానులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు..

భూ రీ సర్వే అనేది రైతులు, భూ యజమానుల హక్కులకు సంబంధించిన కీలకమైన ప్రక్రియ. ఈ నేపథ్యంలో సర్వే నిర్వహించే సమయంలో భూముల వివరాలు, సరిహద్దులు, అందుబాటులో ఉన్న రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించాల్సిన అవసరం ఉంది. ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా, ప్రజలకు అనవసర ఇబ్బందులు కలగకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

ప్రజలు తమ భూములకు సంబంధించిన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువస్తే వాటిని పరిశీలించి, నిబంధనల ప్రకారం పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. రీ సర్వే ప్రక్రియలో పారదర్శకత పాటిస్తూ, ప్రజల్లో అధికార యంత్రాంగంపై నమ్మకం పెరిగేలా విధులు నిర్వహించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని స్పష్టం చేశారు.

క్షేత్రస్థాయిలో పర్యవేక్షణకు ప్రాధాన్యం..

ప్రభుత్వం చేపట్టే భూ సంబంధిత కార్యక్రమాలు ప్రజలకు ప్రయోజనం చేకూర్చేలా ఉండాలంటే క్షేత్రస్థాయిలో అధికారుల పర్యవేక్షణ కీలకమని ఈ సందర్భంగా స్పష్టమవుతోంది. రీ సర్వే పనులను కేవలం కార్యాలయాలకే పరిమితం చేయకుండా, క్షేత్రస్థాయిలో పరిస్థితులను పరిశీలిస్తూ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. సర్వాయిపల్లి గ్రామంలో రీ సర్వే పనులు సక్రమంగా పూర్తయ్యేలా సంబంధిత అధికారులు సమన్వయంతో ముందుకు సాగాలని RDO శ్రీధర్ బాబు సూచించినట్లు సమాచారం. ఈ సమావేశంలో తహసిల్దార్ దివ్య జ్యోతి, DT వేణు,RI సాహితీ పలువురు జిపిఓలు పాల్గొన్నారు.

యువతలో క్రీడాస్ఫూర్తి, ఐకమత్యం పెంపొందించేందుకు క్రీడలు దోహదం..

- సుద్దాలలో వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభం..

- చల్మెడ లక్ష్మీ నరసింహారావు.


బలగం టీవీ, సుద్దాల:



యువతలో క్రీడాస్ఫూర్తిని, ఐకమత్యాన్ని పెంపొందించడంతో పాటు శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసం, క్రమశిక్షణను పెంపొందించడంలో క్రీడలు కీలకపాత్ర పోషిస్తాయని బీఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీ నరసింహారావు అన్నారు.కోనరావుపేట మండలం సుద్దాల గ్రామ సర్పంచ్ కుంటెల్లి నాగరాజు తాతగారైన కుంటెల్లి రాజమల్లయ్య జ్ఞాపకార్థం గ్రామంలో నిర్వహిస్తున్న వాలీబాల్ టోర్నమెంట్‌ను చల్మెడ లక్ష్మీ నరసింహారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను పరిచయం చేసుకుని, పోటీలను ప్రారంభించారు.

ఈ సందర్భంగా చల్మెడ మాట్లాడుతూ.. క్రీడలు యువతలో ఆత్మవిశ్వాసాన్ని, పట్టుదలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ క్రీడాస్ఫూర్తితో ముందుకు సాగాలని క్రీడాకారులకు సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి క్రీడా పోటీలను నిర్వహించడం ద్వారా యువతలో దాగి ఉన్న ప్రతిభ వెలుగులోకి వస్తుందని అన్నారు. క్రీడలు యువత మధ్య స్నేహభావాన్ని, ఐకమత్యాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. కుంటెల్లి రాజమల్లయ్య జ్ఞాపకార్థం వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్న ఆయన, గ్రామీణ ప్రాంతాల్లో క్రీడల అభివృద్ధికి గ్రామస్థులు, యువత సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. క్రీడాకారులు తమ ప్రతిభను చాటుకుంటూ ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, న్యాలకొండ రాఘవ రెడ్డి, మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య, సర్పంచులు స్వామి దాసు, జిన్న అనూష-అనిల్, మల్లేష్, వెంకటేష్, మాజీ ఎంపీపీ చంద్రయ్య గౌడ్, భూమారెడ్డి, మహేష్, పరశురామ్, సింగం ప్రసాద్, సుమన్, శివతేజ, కిరణ్, అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా సురుకొంటి తిరుపతి రెడ్డి



– అభినందనలు తెలిపిన బీజేపీ జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి

బలగం టీవీ, తంగళ్లపల్లి:

రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకులు సురుకొంటి తిరుపతి రెడ్డి బీజేపీ కిసాన్ మోర్చా రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యదర్శిగా నూతనంగా నియమితులైన సందర్భంగా, శుక్రవారం రోజు బీజేపీ జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి ని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి సురుకొంటి తిరుపతి రెడ్డి ని శాలువాతో సత్కరించి, నూతన బాధ్యతలు చేపట్టినందుకు అభినందనలు తెలియజేశారు. అదేవిధంగా జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు శ్రీ అన్నాడి జలపతి రెడ్డి గారిని కూడా శాలువాతో సన్మానించారు.

ఈ సందర్భంగా రెడ్డబోయిన గోపి మాట్లాడుతూ, రాజన్న సిరిసిల్ల జిల్లాలో కిసాన్ మోర్చాను మరింత బలోపేతం చేస్తూ రైతుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. రైతులకు అండగా నిలుస్తూ వారి సంక్షేమం కోసం నిరంతరం పనిచేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న వివిధ పథకాలు, కార్యక్రమాలపై రైతులకు అవగాహన కల్పించాలని, అర్హులైన రైతులకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేయాలని తెలిపారు. గ్రామస్థాయిలో కిసాన్ మోర్చా కార్యకలాపాలను విస్తృతం చేస్తూ, పార్టీ అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. రైతుల సంక్షేమంతో పాటు భారతీయ జనతా పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కోశాధికారి ఆసాని రామలింగారెడ్డి, బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు, రాజన్నపేట ఉపసర్పంచ్ ఉడుగుల యాదగిరి, బీజేపీ సీనియర్ నాయకులు, సారంపల్లి ఉపసర్పంచ్ సిరిసిల్ల వంశీ, తంగళ్లపల్లి మేజర్ గ్రామపంచాయతీ వార్డు సభ్యులు జిందం సంతోష్, కూరపాటి కృష్ణారెడ్డి, వీరవేణి రాజు, విష్ణువర్ధన్ రెడ్డి, మిట్టపల్లి ప్రశాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గుజ్జ సత్యంకు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ ఇవ్వాలి..

- బీసీ ఉద్యమం, విద్యా, వైద్య రంగాల్లో ఆయన సేవలను గుర్తించాలి..

- జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా కన్వీనర్ గడ్డం నరేష్ డిమాండ్..

బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:

బీసీ వర్గాల హక్కుల సాధన కోసం దశాబ్ద కాలంగా ఉద్యమిస్తూ, విద్యా, వైద్య రంగాల్లో సామాజిక సేవలందిస్తున్న జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం (గుజ్జ సత్యనారాయణ)కు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ పదవి కల్పించేలా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా కన్వీనర్ గడ్డం నరేష్ డిమాండ్ చేశారు.

గుజ్జ సత్యం బీసీ ఉద్యమంలో చురుకుగా పాల్గొంటూ వెనుకబడిన వర్గాల హక్కులు, సామాజిక న్యాయం, రాజకీయ ప్రాతినిధ్యం, విద్యా, ఉద్యోగ అవకాశాల సాధన కోసం నిరంతరం కృషి చేస్తున్నారని నరేష్ పేర్కొన్నారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులుగా, బీసీ జేఏసీ రాష్ట్ర కోఆర్డినేటర్‌గా ఆయన నిర్వహిస్తున్న బాధ్యతల ద్వారా బీసీల సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్తున్నారని తెలిపారు. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లు, కులగణనలో బీసీలకు న్యాయం, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు, బీసీ సంక్షేమ పథకాల సమర్థవంతమైన అమలు వంటి అంశాలపై గుజ్జ సత్యం నిరంతరం తన గళాన్ని వినిపిస్తున్నారని అన్నారు. బీసీ సమాజానికి సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం సాధించాలనే లక్ష్యంతో ఆయన చేస్తున్న కృషిని గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు.

విద్యారంగంలో సుమారు రెండు దశాబ్దాలుగా సేవలందిస్తూ విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణానికి గుజ్జ సత్యం కృషి చేస్తున్నారని నరేష్ తెలిపారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు నాణ్యమైన విద్య అందుబాటులో ఉండేలా పనిచేస్తున్నారని పేర్కొన్నారు. అదేవిధంగా, సత్యం హోమియోపతి ద్వారా సామాన్యులకు అందుబాటులో వైద్య సేవలు అందించేందుకు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. విద్యా, వైద్య రంగాల్లో ఆయనకు ఉన్న అనుభవం, సామాజిక సేవ పట్ల నిబద్ధతను పరిగణనలోకి తీసుకోవాలని కోరారు.



పద్మశాలి సామాజిక వర్గానికి చెందిన గుజ్జ సత్యం చేనేత కార్మికుల సమస్యలు, వారి వృత్తి పరిరక్షణ, జీవనోపాధి మెరుగుదల, ఆర్థిక భరోసా వంటి అంశాలపైనా స్పందిస్తున్నారని నరేష్ పేర్కొన్నారు. వెనుకబడిన వర్గాలు, పేదలు, విద్యార్థులు, కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న వ్యక్తులకు తగిన గుర్తింపు లభించాలని అభిప్రాయపడ్డారు.

భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 171(5)లో పేర్కొన్న సామాజిక సేవా రంగానికి సంబంధించిన ప్రమాణాల ప్రకారం గుజ్జ సత్యం అందించిన సేవలు, అనుభవాన్ని పరిశీలించాలని గడ్డం నరేష్ కోరారు. బీసీ ఉద్యమానికి, సమాజానికి ఆయన చేసిన సేవలను గుర్తించి, గవర్నర్ కోటా ఎమ్మెల్సీ నామినేషన్ కోసం గుజ్జ సత్యం పేరును తెలంగాణ గవర్నర్‌కు సిఫారసు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు మారవేణి మహేష్ యాదవ్, పెరుగు పర్శరాములు, వేములవాడ అర్బన్ మండలం ప్రధానకార్యదర్శి పోచంపల్లి కనకరాజు, సంకెపల్లి గ్రామశాఖ అధ్యక్షులు బుర్ర పర్శరాములు, నాంపల్లి వేణు తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు.

జింబాబ్వేపై భారత్ ఘన విజయం..



కెప్టెన్‌గా మంధాన శుభారంభం
4 వికెట్ల తేడాతో గెలిచిన మహిళా టీమిండియా
దీప్తి శర్మ, నికీ ప్రసాద్ అద్భుత పోరాటం
కష్టాల్లో ఆదుకుని సిరీస్‌లో 1-0 ఆధిక్యం

బలగం టీవీ, రాయ్‌పూర్

జింబాబ్వేతో జరిగిన తొలి టీ20 మ్యాచ్‌లో భారత మహిళల జట్టు అద్భుత విజయం సాధించింది. రాయ్‌పూర్ వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో సమష్టిగా రాణించిన టీమిండియా 4 వికెట్ల తేడాతో జింబాబ్వేపై గెలుపొంది, 3 మ్యాచ్‌ల సిరీస్‌లో 1-0 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. ఈ విజయంతో భారత జట్టు కొత్త పూర్తి స్థాయి కెప్టెన్ [illegible] పీకల్లోతు కష్టాల్లో పడిన టీమిండియా

అనంతరం 115 పరుగుల స్వల్ప లక్ష్య ఛేదనలో బరిలోకి దిగిన టీమిండియాకు ఆదిలోనే గట్టి షాక్ తగిలింది. జింబాబ్వే బౌలర్ న్యాశా గ్వాంజుర (3/18) విజృంభించడంతో భారత్ కేవలం 19 పరుగులకే 4 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. కెప్టెన్ స్మృతి మంధాన (9), షఫాలీ వర్మ (4), అనుష్క శర్మ (4), హర్మన్‌ప్రీత్ కౌర్ (1) తక్కువ స్కోర్లకే పెవిలియన్ చేరి తీవ్రంగా నిరాశపరిచారు.

దీప్తి, నికీ అరుదైన భాగస్వామ్యం

ఈ క్లిష్ట సమయంలో దీప్తి శర్మ (37 బంతుల్లో 49, 8 ఫోర్లు), నికీ ప్రసాద్ (35 బంతుల్లో 39 నాటౌట్, 6 ఫోర్లు) బాధ్యతాయుతంగా ఆడి జట్టును ఆదుకున్నారు. ఐదో వికెట్‌కు ఈ జోడి అద్భుతమైన రీతిలో 82 పరుగులు జోడించి జట్టును విజయతీరాలకు చేర్చింది. చివరికి భారత్ 15.4 ఓవర్లలో 6 వికెట్లకు 116 పరుగులు చేసి విజయాన్ని అందుకుంది. ఇరు జట్ల మధ్య రెండో టీ20 ఆదివారం ఇదే వేదికపై జరగనుంది.



టీమిండియాలోకి భువనేశ్వర్ కుమార్ రీ-ఎంట్రీ..

విండీస్‌తో ఆఖరి టీ20కి ప్రకటన!
అర్షదీప్ సింగ్ గాయంతో తెరపైకి వెటరన్ పేసర్
నేడే బెంగళూరు వేదికగా సిరీస్ నిర్ణయాత్మక పోరు
2-2తో సమంగా ఉన్న ఇరు జట్లు

బలగం టీవీ, హైదరాబాద్

సుమారు నాలుగేళ్ల విరామం తర్వాత టీమిండియాలోకి పునరాగమనం చేయనున్న సీనియర్ పేసర్ భువనేశ్వర్ కుమార్ అనుకున్నదానికంటే ముందే భారత జెర్సీ ధరించే అవకాశం దక్కింది. న్యూజిలాండ్ పర్యటనలోని టీ20 సిరీస్ ద్వారా రీ-ఎంట్రీ ఇస్తాడని భావించిన భువీ.. వెస్టిండీస్‌తో జరగనున్న ఆఖరి టీ20 మ్యాచ్ కోసం తాజాగా జట్టులోకి వచ్చాడు. ఇటీవల విండీస్‌తో జరిగిన నాలుగో టీ20లో స్టార్ పేసర్ అర్షదీప్ సింగ్ భుజానికి గాయం కావడంతో, బీసీసీఐ సెలక్షన్ కమిటీ అత్యవసరంగా భువనేశ్వర్‌ను జట్టులోకి ఎంపిక చేసింది. ఈ మేరకు బీసీసీఐ శుక్రవారం అధికారికంగా ప్రకటన విడుదల చేసింది.

అర్షదీప్ గాయం.. భువీకి అనూహ్య అవకాశం

అక్టోబర్ 14న హైదరాబాద్‌లోని ఉప్పల్ వేదికగా జరిగిన నాలుగో టీ20లో బౌలింగ్ చేస్తున్న సమయంలో అర్షదీప్ భుజానికి తీవ్ర గాయమైంది. దీంతో ముందు జాగ్రత్త చర్యగా మేనేజ్‌మెంట్ భువీని జట్టులోకి తీసుకుంది. ప్రస్తుతం బెంగళూరులోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (ఎన్‌సీఏ)లో ప్రాక్టీస్‌లో ఉన్న భువనేశ్వర్ కుమార్ వెంటనే భారత శిబిరంలో చేరనున్నాడు. అయితే అర్షదీప్‌ను పూర్తిగా సిరీస్ నుంచి తప్పించనప్పటికీ, అతడి ఫిట్‌నెస్ మరియు రికవరీని బట్టి ఐదో టీ20లో ఆడే అంశంపై తుది నిర్ణయం తీసుకుంటారు.

సిరీస్ విజేత ఎవరో తేల్చే కీలక పోరు

ఐదు మ్యాచ్‌ల ఈ టీ20 సిరీస్‌లో ఇప్పటివరకు ముగిసిన నాల్గింటిలో భారత్, వెస్టిండీస్ రెండు చొప్పున మ్యాచ్‌లను గెలుపొందాయి. దీంతో సిరీస్ ప్రస్తుతం 2-2తో ఉత్కంఠభరితంగా ఉమ్మడిగా కొనసాగుతోంది. సిరీస్ విజేతను నిర్ణయించే ఐదో మరియు ఆఖరి టీ20 మ్యాచ్ శనివారం సాయంత్రం 7 గంటలకు బెంగళూరులోని ఎం. చిన్నస్వామి స్టేడియంలో జరగనుంది. కీలకమైన ఈ మ్యాచ్‌లో వెటరన్ భువనేశ్వర్ కుమార్ అనుభవం టీమిండియాకు ఏ మేరకైందోనని క్రికెట్ అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

ఆఖరి టీ20 కోసం అప్డేటెడ్ భారత జట్టు:

శ్రేయాస్ అయ్యర్ (కెప్టెన్), తిలక్ వర్మ (వైస్ కెప్టెన్), అభిషేక్ శర్మ, వైభవ్ సూర్యవంశీ, ఇషాన్ కిషన్ (వికెట్ కీపర్), సంజు శాంసన్ (వికెట్ కీపర్), శివమ్ దూబే, కుల్దీప్ యాదవ్, అక్షర్ పటేల్, రవి బిష్ణోయ్, నితీశ్ కుమార్ రెడ్డి, అర్షదీప్ సింగ్ (ఫిట్‌నెస్‌కు లోబడి), ప్రిన్స్ యాదవ్, మయంక్ యాదవ్, నమన్ ధీర్, భువనేశ్వర్ కుమార్.

కివీస్‌తో పోరుకు భారత జట్లు ఖరారు







గిల్, అయ్యర్‌లకు సారథ్య బాధ్యతలు!
న్యూజిలాండ్ పర్యటనకు వన్డే, టెస్టు జట్లను ప్రకటించిన బీసీసీఐ
చివరి రెండు వన్డేలకు కెప్టెన్‌గా శ్రేయాస్ అయ్యర్
టెస్టు జట్టులోకి ఆకాశ్ దీప్ రీ-ఎంట్రీ

బలగం టీవీ, హైదరాబాద్

మరో వారంలో ప్రారంభం కానున్న న్యూజిలాండ్ పర్యటన కోసం భారత పురుషుల క్రికెట్ జట్టును బిసిసిఐ (బీసీసీఐ) అధికారికంగా ప్రకటించింది. ఇప్పటికే టీ20 జట్టును వెల్లడించిన సెలెక్టర్లు, తాజాగా ఐదు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌తో పాటు ప్రతిష్టాత్మక టెస్టు సిరీస్ కోసం జట్లను ఖరారు చేశారు. వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా ఐదు వన్డేల సిరీస్‌కు బీసీసీఐ రెండు వేర్వేరు జట్లను ఎంపిక చేయడం విశేషం.

రెండు వన్డే జట్లు.. శ్రేయాస్‌కు సారథ్యం

ఈ వన్డే సిరీస్‌లో తొలి మూడు మ్యాచ్‌లకు రెగ్యులర్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ జట్టును నడిపించనుండగా, వైస్ కెప్టెన్‌గా శ్రేయాస్ అయ్యర్ వ్యవహరిస్తాడు. ఇక చివరి రెండు వన్డేలకు శ్రేయాస్ అయ్యర్ కెప్టెన్‌గా బాధ్యతలు చేపడతాడు. సీనియర్ దిగ్గజాలు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలు రెండు వన్డే జట్లలోనూ ప్రధాన ఆకర్షణగా నిలవనున్నారు.

తొలి మూడు వన్డేల భారత్ జట్టు

శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, శ్రేయస్ అయ్యర్ (వైస్ కెప్టెన్), కేఎల్ రాహుల్, నితీశ్ కుమార్ రెడ్డి, అక్షర్ పటేల్, నమన్ ధీర్, అన్షుల్ కాంబోజ్, గుర్నూర్ బ్రార్, రుతురాజ్ గైక్వాడ్, అర్షదీప్ సింగ్, ఇషాన్ కిషన్, మహ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ, కుల్దీప్ యాదవ్.

చివరి రెండు వన్డేల భారత్ జట్టు:

శ్రేయాస్ అయ్యర్ (కెప్టెన్), ఇషాన్ కిషన్ (వైస్ కెప్టెన్), రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, తిలక్ వర్మ, నితీశ్ కుమార్ రెడ్డి, అక్షర్ పటేల్, నమన్ ధీర్, ఆకిబ్ నబీ, గుర్నూర్ బ్రార్, రుతురాజ్ గైక్వాడ్, అర్షదీప్ సింగ్, కుమార కుషాగ్ర, మహ్మద్ సిరాజ్, యశ్ ఠాకూర్, కుల్దీప్ యాదవ్.

టెస్టు జట్టులో ఆకాశ్ దీప్.. పంత్ ఫిట్‌నెస్‌పై ఆంక్షలు

రెండు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌కు శుభ్‌మన్ గిల్ కెప్టెన్‌గా వ్యవహరించనుండగా, కేఎల్ రాహుల్ వైస్ కెప్టెన్‌గా ఎంపికయ్యాడు. ఈ జట్టులోకి వేగవంతమైన బౌలర్ ఆకాశ్ దీప్ మళ్లీ పునరాగమనం చేశాడు. అయితే, గాయం నుంచి కోలుకుంటున్న స్టార్ వికెట్ కీపర్ బ్యాటర్ రిషభ్ పంత్ ఎంపికై ఉన్నప్పటికీ, సిరీస్ ప్రారంభానికి ముందు అతడు తన ఫిట్‌నెస్‌ను నిరూపించుకోవాల్సి ఉంటుంది.

భారత టెస్టు జట్టు:

శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), కెఎల్ రాహుల్ (వైస్ కెప్టెన్), యశస్వి జైస్వాల్, దేవ్ దత్ పడిక్కల్, రిషభ్ పంత్ (ఫిట్‌నెస్‌కు లోబడి), ధ్రువ్ జురెల్, రవీంద్ర జడేజా, అన్షుల్ కాంబోజ్, జస్ప్రీత్ బుమ్రా, ప్రసిద్ధ్ కృష్ణ, ఆకాశ్ దీప్, సాయి సుదర్శన్, నితీశ్ కుమార్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్, మహ్మద్ సిరాజ్

బీసీసీఐ సీనియర్ సెలెక్టర్ రేసులో వసీం జాఫర్!

బలగం టీవీ, న్యూఢిల్లీ:

భారత పురుషుల క్రికెట్ జట్టు సీనియర్ సెలక్షన్ కమిటీ ఛైర్మన్‌గా ఉన్న అజిత్ అగార్కర్ పదవీకాలం ముగిసిన నేపథ్యంలో ఖాళీ అయిన జాతీయ సెలెక్టర్ పోస్టుకు టీమిండియా మాజీ ఓపెనర్ వసీం జాఫర్ దరఖాస్తు చేసుకున్నారు. ఈ విషయాన్ని ఆయన స్వయంగా ధ్రువీకరించారు. బీసీసీఐ ఆహ్వానించిన ఈ కీలక పదవి కోసం తాన్ అప్లై చేసినట్లు జాఫర్ వెల్లడించారు.

టెస్టు అనుభవంలో అందరికంటే ముందంజ

48 ఏళ్ల వసీం జాఫర్ భారత్ తరఫున 31 టెస్టుల్లో ప్రాతినిధ్యం వహించి దాదాపు 2,000 పరుగులు సాధించారు. ఇందులో ఐదు అద్భుతమైన శతకాలు ఉన్నాయి. వెస్టిండీస్‌పై ద్విశతకం, దక్షిణాఫ్రికా గడ్డపై సెంచరీతో పాటు కోల్‌కతా వేదికగా పాకిస్థాన్‌పై సాధించిన డబుల్ సెంచరీ ఆయన కెరీర్‌లో మైలురాళ్లుగా నిలిచాయి. అశోక్ మల్హోత్రా, జతిన్ పరాంజపేలతో కూడిన క్రికెట్ అడ్వైజరీ కమిటీ (సిఏసి) ఈ ఎంపిక ప్రక్రియను చేపట్టనుంది. బీసీసీఐ నిబంధనల ప్రకారం దరఖాస్తు చేసుకున్న వారిలో అత్యధిక టెస్టు మ్యాచ్‌లు ఆడిన అనుభవం ఉన్న వ్యక్తికి కమిటీ ఛైర్మన్ అయ్యే అవకాశం ఉంటుంది. ఈ లెక్కన 31 టెస్టులు ఆడిన జాఫర్‌కే ప్రస్తుతం అత్యధిక అనుభవం ఉంది.

ప్రజ్ఞాన్ ఓజా, రమేష్ పోవార్ కాంబినేషన్?

మరోవైపు 24 టెస్టులు ఆడిన మాజీ స్పిన్నర్ ప్రజ్ఞాన్ ఓజానై ఛైర్మన్‌గా కొనసాగించేందుకు బీసీసీఐలోని కొందరు కీలక అధికారులు మొగ్గు చూపుతున్నట్లు సమాచారం. ఒకవేళ ఓజానే ఛైర్మన్‌గా ఎంపికైతే, వెస్ట్ జోన్ ప్రతినిధిగా రెండు టెస్టులు ఆడిన మాజీ స్పిన్నర్ రమేష్ పోవార్‌ను సెలక్షన్ కమిటీలోకి తీసుకునే అవకాశాలు ఉన్నాయి. సిఏసి జరిపే ఇంటర్వ్యూలు, అభ్యర్థుల ప్రదర్శన అంచనా ఆధారంగా కొత్త సెలక్షన్ కమిటీ రూపకల్పనపై బీసీసీఐ తుది నిర్ణయం తీసుకోనుంది.

అన్వే ద్రవిడ్ విధ్వంసకర శతకం..

వినూ మన్కడ్ ట్రోఫీలో దుమ్మురేపిన రాహుల్ కుమారుడు!
గుజరాత్‌పై 100 బంతుల్లోనే 151 పరుగులు బాదిన కర్ణాటక కెప్టెన్
భారీ లక్ష్య ఛేదనలో ఘన విజయం సాధించిన కర్ణాటక

బలగం టీవీ, హైదరాబాద్

టీమిండియా మాజీ హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్ తనయుడు అన్వే ద్రవిడ్ దేశవాళీ క్రికెట్‌లో సంచలన ఇన్నింగ్స్‌తో మెరిశాడు. ప్రతిష్టాత్మక అండర్-19 దేశవాళీ టోర్నమెంట్ అయిన వినూ మన్కడ్ ట్రోఫీలో కర్ణాటక జట్టుకు సారథ్యం వహిస్తున్న అన్వే ద్రవిడ్.. గుజరాత్‌తో జరిగిన మ్యాచ్‌లో విధ్వంసకర శతకంతో చెలరేగిపోయాడు. విశాఖపట్నం వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో కేవలం 100 బంతుల్లోనే ఏకంగా 23 ఫోర్లతో 151 పరుగులు బాది జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు.

భారీ లక్ష్య ఛేదనలో అన్వే వీరవిహారం

ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన గుజరాత్ జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 357 పరుగుల భారీ స్కోరు సాధించింది. గుజరాత్ బ్యాటర్లు సమీర్ భండారి, యశ్ పంజ్‌వాని ఐదో వికెట్‌కు 217 పరుగుల భారీ భాగస్వామ్యంతో జట్టును పటిష్ట స్థితిలో నిలిపారు. అనంతరం 358 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన కర్ణాటకకు ఆరంభంలోనే ఎదురుదెబ్బ తగిలింది. ఓపెనర్లు విఫలమైనప్పటికీ, కెప్టెన్ అన్వే ద్రవిడ్ మాత్రం గుజరాత్ బౌలర్లను ఉతికిపారేశాడు. ధ్రువ్ కృష్ణన్‌తో కలిసి మూడో వికెట్‌కు 204 పరుగుల రికార్డు భాగస్వామ్యాన్ని నెలకొల్పి కర్ణాటక విజయానికి బలమైన బాటలు వేశాడు.

ధ్రువ్ కృష్ణన్ వెనుదిరిగినా తన దూకుడును ఆపని అన్వే ద్రవిడ్.. మైదానంలో నలుమూలలా షాట్లు బాదుతూ స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. చివరకు 44వ ఓవర్‌లో 151 పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద అతడు ఔటయ్యాడు. అన్వే వెనుదిరిగినప్పటికీ, మిగతా బ్యాటర్లు రాణించడంతో కర్ణాటక జట్టు మరో 5 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని విజయవంతంగా ఛేదించింది. ఢిల్లీతో జరిగిన గత మ్యాచ్‌లోనూ అన్వే కేవలం 41 బంతుల్లోనే 85 పరుగులు చేసి జట్టు విజయంలో (418 పరుగులు) ముఖ్య భూమిక పోషించాడు. గతేడాది అఫ్గానిస్థాన్‌తో జరిగిన మ్యాచ్ ద్వారా భారత అండర్-19 జట్టు తరఫున అరంగేట్రం చేసిన అన్వే, ప్రస్తుతం అదే జోరును కొనసాగిస్తూ సెలక్టర్ల దృష్టిని ఆకర్షిస్తున్నాడు.



ఆసియా కప్ రేసులో ద్రవిడ్, సెహ్వాగ్ తనయులు

దేశవాళీ టోర్నీల్లో అదరగొడుతున్న అన్వే ద్రవిడ్‌కు నవంబర్‌లో జరగనున్న అండర్-19 ఆసియా కప్ జట్టులో చోటు దక్కడం ఖాయంగా కనిపిస్తోంది. ఇదిలా ఉంటే, ఇదే వినూ మన్కడ్ ట్రోఫీలో మరో దిగ్గజ ఆటగాడి కుమారుడు కూడా అదరగొడుతున్నాడు. టీమిండియా మాజీ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ తనయుడు ఆర్యవీర్ సెహ్వాగ్ సైతం విధ్వంసకర బ్యాటింగ్‌తో చెలరేగుతున్నాడు. చండీగఢ్‌తో జరిగిన మ్యాచ్‌లో ఆర్యవీర్ 143 బంతుల్లో 19 ఫోర్లు, 8 భారీ సిక్సర్లతో 173 పరుగులు సాధించాడు. అద్భుత ఫామ్‌లో ఉన్న ఈ యువ ఆటగాళ్లు ఇద్దరూ త్వరలో జరుగనున్న అండర్-19 ఆసియా కప్ బరిలోకి దిగే అవకాశాలు స్పష్టంగా ఉన్నాయి.

ఆర్యవీర్ సెహ్వాగ్ వీరవిహారం..

వినూ మన్కడ్ ట్రోఫీలో తండ్రిని తలపించిన సెహ్వాగ్ తనయుడు!
చండీగఢ్‌పై 143 బంతుల్లో 173 పరుగులు బాదిన ఢిల్లీ కెప్టెన్
19 ఫోర్లు, 8 భారీ సిక్సర్లతో చెలరేగిన యంగ్ ఓపెనర్
మైదానంలో స్వేచ్ఛగా ఆడటమే నా సలహా అంటున్న వీరేంద్ర సెహ్వాగ్

బలగం టీవీ, హైదరాబాద్

టీమిండియా మాజీ డాషింగ్ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ తనయుడు ఆర్యవీర్ సెహ్వాగ్ దేశవాళీ క్రికెట్‌లో తన తండ్రిని తలపించేలా అద్భుతమైన ఇన్నింగ్స్‌తో చెలరేగిపోయాడు. ప్రతిష్టాత్మక అండర్-19 దేశవాళీ టోర్నమెంట్ అయిన వినూ మన్కడ్ ట్రోఫీలో ఢిల్లీ అండర్-19 జట్టుకు సారథ్యం వహిస్తున్న ఆర్యవీర్.. చండీగఢ్‌తో జరిగిన మ్యాచ్‌లో ఆకాశమే హద్దుగా బ్యాటింగ్ చేశాడు. విశాఖపట్నం వేదికగా జరుగుతున్న ఈ మ్యాచ్‌లో కేవలం 143 బంతుల్లోనే 19 ఫోర్లు, 8 గగనచ□□ సిక్సర్లతో ఏకంగా 173 పరుగులు సాధించాడు. ఆర్యవీర్ విధ్వంసకర ఇన్నింగ్స్‌తో ఢిల్లీ జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 289 పరుగుల గౌరవప్రదమైన స్కోరును నమోదు చేసింది.

భాగస్వామ్యాలతో జట్టును నిలబెట్టిన ఆర్యవీర్

ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్ ఎంచుకున్న ఢిల్లీ జట్టుకు ఓపెనర్లు ఆర్యవీర్ సెహ్వాగ్, అర్నవ్ బుక్కా అద్భుతమైన ఆరంభాన్ని అందించారు. తొలి వికెట్‌కు ఈ జోడి 98 పరుగులు జోడించింది. అర్నవ్ ఔటైన తర్వాత క్రీజులోకి వచ్చిన వికెట్ కీపర్ అభిరాజ్ సింగ్‌తో కలిసి ఆర్యవీర్ స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. మూడో వికెట్‌కు 48 పరుగులు, శాంతను యాదవ్‌తో కలిసి ఐదో వికెట్‌కు కీలకమైన 89 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. ఇన్నింగ్స్ చివర్లో 46వ ఓవర్‌లో శ్రేష్ఠ్ దుగల్ బౌలింగ్‌లో ఆర్యవీర్ వెనుదిరిగాడు.

గతంలో కర్ణాటకతో జరిగిన మ్యాచ్‌లో ఢిల్లీ జట్టు భారీగా పరుగులు సమర్పించుకుని (418 పరుగులు) 220 పరుగులకే ఆలౌట్ కాగా, ఆ మ్యాచ్‌లో ఆర్యవీర్ 32 పరుగులు మాత్రమే చేశాడు. కానీ తాజా మ్యాచ్‌లో మాత్రం తన మార్క్ దూకుడును ప్రదర్శించి అందరి దృష్టిని ఆకర్షించాడు. ఇటీవల రాజ్‌కోట్‌లో ఆస్ట్రేలియా అండర్-19 జట్టుతో జరిగిన అనధికారిక వన్డే సిరీస్ ద్వారా భారత అండర్-19 జట్టు తరఫున అరంగేట్రం చేసిన ఆర్యవీర్ 3 మ్యాచ్‌లలో కలిపి 109 పరుగులు చేశాడు. ప్రస్తుతం ఢిల్లీ ప్రీమియర్ లీగ్‌లో ఢిల్లీ లయన్స్ తరఫున ఆడుతున్న ఈ యంగ్ టాలెంటెడ్ బ్యాటర్, భవిష్యత్‌లోనూ ఇదే జోరు కొనసాగించాలని పట్టుదలగా ఉన్నాడు.



కొడుకు ఆటతీరుపై వీరేంద్ర సెహ్వాగ్ భావోద్వేగ వ్యాఖ్యలు

తన కుమారుడు ఆర్యవీర్ ప్రదర్శన మరియు భవిష్యత్ ప్రయాణం గురించి ఇటీవల ఒక ఇంటర్వ్యూలో వీరేంద్ర సెహ్వాగ్ మాట్లాడుతూ పలు ఆసక్తికరమైన సలహాలు ఇచ్చినట్లు వెల్లడించారు. తన కొడుకును చూస్తుంటే ఎంతో గర్వంగా ఉంటుందని, అయితే ఎప్పుడూ ఒక రకమైన ఒత్తిడి ఉంటుందని పేర్కొన్నారు. 'మైదానంలో నిన్ను నువ్వు పూర్తిగా ఆవిష్కరించుకో. భారీ స్కోర్లు సాధించాలనే ఆలోచనను పక్కన పెట్టి కేవలం ఆటను ఆస్వాదించు. నువ్వు స్వేచ్ఛగా ఆడితే పరుగులు వాటంతటవే వస్తాయి' అని ఆర్యవీర్‌కు సూచించినట్లు సెహ్వాగ్ తెలిపారు.

క్రికెట్‌లో ప్రశంసలతో పాటు విమర్శలు, ద్వేషం కూడా సహజమని, వాటికి ఎలాంటి స్పందన ఇవ్వకుండా కేవలం తన నైపుణ్యాలను మెరుగుపరుచుకోవడంపైనే దృష్టి పెట్టాలని కొడుకుతో చెప్పినట్లు ఆయన వివరించారు. బయటి వ్యక్తులు ఏమంటున్నారనే దానికంటే కష్టపడి ప్రాక్టీస్ చేయడంపైనే ఫోకస్ పెట్టాలని వీరేంద్ర సెహ్వాగ్ తన కుమారుడికి దిశానిర్దేశం చేశారు. తండ్రి ఇచ్చిన విలువైన సలహాలతో ముందుకు సాగుతున్న ఆర్యవీర్, వరుస సెంచరీలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటున్నాడు.

డిఫెండింగ్ ఛాంపియన్ రాజ్‌పుతానా రాయల్స్‌కు చోళా చీఫ్స్ షాక్!

బలగం టీవీ, హైదరాబాద్

ఆర్చరీ ప్రిమియర్ లీగ్ (ఏపీఎల్) సీజన్ 2లో ఇప్పటికే ప్లేఆఫ్స్ రేసు నుంచి తప్పుకున్న చోళా చీఫ్స్ జట్టు వరుసగా రెండో రోజు కూడా ప్రత్యర్థుల ఆశలపై నీళ్లు చల్లింది. శుక్రవారం ఇక్కడ జరిగిన ఉత్కంఠభరిత పోరులో డిఫెండింగ్ ఛాంపియన్ రాజ్‌పుతానా రాయల్స్‌ను 5-3 తేడాతో చోళా చీఫ్స్ మట్టికరిపించింది. ఈ ఓటమితో రాయల్స్ జట్టు కేవలం 8 పాయింట్లతో నిలిచి, మిగిలిన ఒక్క మ్యాచ్‌లో విజయం సాధిస్తే తప్ప నాకౌట్ చేరలేని క్లిష్ట పరిస్థితుల్లో పడింది. విజయం సాధించినప్పటికీ, సెట్ పాయింట్ల తేడా తక్కువగా ఉండటంతో చోళా చీఫ్స్ (6 పాయింట్లు) టాప్-4 రేసులోకి రాలేకపోయింది.

కలిసివచ్చిన షూటింగ్ ఆర్డర్ మార్పు

చోళా చీఫ్స్ సాధించిన ఈ విజయంలో తమ షూటింగ్ ఆర్డర్‌లో చేసిన వ్యూహాత్మక మార్పు కీలక పాత్ర పోషించింది. ఫామ్‌లో ఉన్న కొలంబియా కాంపౌండ్ ఆర్చర్ అలెజాండ్రా ఉస్క్యూయానో మరియు వెటరన్ భారత ఆర్చర్ రజత్ చౌహాన్‌లను చివరగా (యాంకర్లుగా) దింపగా, రికర్వ్ ఆర్చర్లు వారి కంటే ముందే బాణాలు వదిలేలా వ్యూహం రచించారు. గురువారం పర్‌ఫెక్ట్ 80/80 స్కోరు సాధించిన ఉస్క్యూయానో, తాజా మ్యాచ్‌లోనూ తన జోరును కొనసాగించి 80 పాయింట్లకు గాను 79 పాయింట్లు సాధించి సత్తా చాటింది.

హోరాహోరీగా సాగిన పోరు

తొలి సెట్‌లో రాజ్‌పుతానా రాయల్స్ తీవ్రంగా తడబడింది. టోక్యో ఒలింపిక్స్ ఛాంపియన్ మీట్ గాజోజ్ కేవలం 6 పాయింట్లే సాధించడంతో రాయల్స్ 69 పాయింట్లకే పరిమితమైంది. రెండో సెట్‌లో స్వాతి స్థానంలో ఎల్లా గిబ్సన్‌ను సబ్‌స్టిట్యూట్‌గా దించిన రాయల్స్ తిరిగి పుంజుకుని సెట్‌ను కైవసం చేసుకుంది. అయితే మూడో సెట్‌లో చోళా చీఫ్స్ కాంపౌండ్ ఆర్చర్లు పర్‌ఫెక్ట్ 40 పాయింట్లు సాధించి మళ్లీ ఆధిపత్యం ప్రదర్శించారు. చివరి సెట్‌లో తీవ్ర ఒత్తిడి నడుమ రజత్ చౌహాన్ తన ఆఖరి బాణంతో కీలకమైన 9 పాయింట్లు సాధించి సెట్‌ను సమం చేయడంతో చోళా చీఫ్స్ 5-3తో విజయాన్ని ఖాయం చేసుకుంది.

జట్టు కోచ్‌లకు షూటింగ్ ఆర్డర్ మార్పు సలహా ఇచ్చింది తానేనని, అంతర్జాతీయ పోటీల్లో భారత కాంపౌండ్ జట్టుకు ముగింపు ఆర్చర్‌గా వ్యవహరించిన తన అనుభవం ఈ మ్యాచ్‌లో ఎంతగానో ఉపయోగపడిందని రజత్ చౌహాన్ మ్యాచ్ అనంతరం వెల్లడించారు.

ఎఫ్ఐహెచ్ ప్రో లీగ్‌లో జర్మనీతో భారత్ పురుషుల తొలి పోరు..

మహిళలకు గ్రేట్ బ్రిటన్‌తో మ్యాచ్!
ఫిబ్రవరి 13 నుంచి ప్రారంభం కానున్న హాకీ ప్రో లీగ్ హోమ్ లెగ్
పురుషుల జట్టుకు జర్మనీ, అర్జెంటీనా, బ్రిటన్, స్పెయిన్‌లతో మ్యాచ్‌లు
మహిళల జట్టుకు గ్రేట్ బ్రిటన్, స్పెయిన్‌లతో పోటీలు

బలగం టీవీ, న్యూఢిల్లీ

ప్రతిష్టాత్మక 'ఎఫ్ఐహెచ్ ప్రో లీగ్ 2026-27' సీజన్‌లో భారత హాకీ జట్ల ప్రయాణానికి షెడ్యూల్ ఖరారైంది. స్వదేశంలో (హోమ్ లెగ్) జరగనున్న ఈ మ్యాచ్‌లలో భారత పురుషుల జట్టు ఫిబ్రవరి 13న పటిష్టమైన జర్మనీతో తమ తొలి పోరును ప్రారంభించనుండగా, మహిళల జట్టు ఫిబ్రవరి 23న గ్రేట్ బ్రిటన్‌తో తలపడనుంది.

ఫిబ్రవరి 13 నుంచి 28 వరకు హోమ్ లెగ్ పోరు

భారత గడ్డపై ఫిబ్రవరి 13 నుంచి 28 వరకు ఈ ప్రో లీగ్ మ్యాచ్‌లు జరగనున్నాయి. పురుషుల విభాగంలో భారత్ జట్టు జర్మనీ, అర్జెంటీనా, గ్రేట్ బ్రిటన్, స్పెయిన్ జట్లతో పోటీపడనుంది. మరోవైపు భారత మహిళల జట్టు గ్రేట్ బ్రిటన్, స్పెయిన్ జట్లతో తలపడనుంది. ప్రపంచవ్యాప్తంగా అగ్రశ్రేణి జట్లు పాల్గొనే ఈ లీగ్‌లో విజయం సాధించాలని భారత జట్లు పట్టుదలతో ఉన్నాయి.

భారత్ మ్యాచ్‌ల షెడ్యూల్ వివరాలు:

పురుషుల జట్టు మ్యాచ్‌లు:

జర్మనీతో: ఫిబ్రవరి 13, 16

అర్జెంటీనాతో: ఫిబ్రవరి 15, 18

గ్రేట్ బ్రిటన్‌తో: ఫిబ్రవరి 20, 24

స్పెయిన్‌తో: ఫిబ్రవరి 25, 27

మహిళల జట్టు మ్యాచ్‌లు:

గ్రేట్ బ్రిటన్‌తో: ఫిబ్రవరి 23, 26, 27

స్పెయిన్‌తో: ఫిబ్రవరి 24, 28

బలగం TV BALAGAM

balagamtv100@gmail.com

నా కెరీర్‌లో గర్వపడే సినిమా 'రణబాలి'



'ఇది నా 14వ సినిమా. ముప్పై సినిమాలు చేసిన తర్వాత కూడా ఒక సినిమా గురించి, అందులోని పర్‌ఫార్మెన్స్ గురించి ప్రేక్షకులు మాట్లాడుకుంటారు. అలాంటి చిత్రమే 'రణబాలి'. ఈ సినిమా చేస్తున్నప్పుడు పెద్ద హిట్ కొట్టాలి.. బాక్సాఫీస్ వద్ద పెద్ద నెంబర్స్ క్రియేట్ చేయాలని లక్ష్యంగా పెట్టుకోలేదు. అందరికి చెప్పాల్సిన కథ అనిపించింది. నా కెరీర్‌లో గర్వపడే సినిమా అవుతుంది' అన్నారు అగ్ర కథానాయకుడు విజయ్ దేవరకొండ.ఆయన తాజా చిత్రం 'రణబాలి' శుక్రవారం ప్రేక్షకుల ముందుకొచ్చింది. రాహుల్ సంకృత్యాన్ దర్శకత్వంలో మైత్రీమూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని నిర్మించింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో విజయ్ దేవరకొండ మాట్లాడుతూ పైవిధంగా స్పందించారు. ఇంకా ఆయన మాట్లాడుతూ 'ఈ ఏడాది తెలుగు సినిమా నుంచి వచ్చిన బెస్ట్‌ఫిల్మ్ ఇదని చెప్పగలను.సినిమాలోని కొన్ని ఎపిసోడ్స్ గురించి గొప్పగా మాట్లాడుకుంటున్నారు. డైరెక్టర్ విక్రమ్ కుమార్‌తో ఓ రొమాంటిక్ సినిమా చేయబోతున్నా. మంచి స్క్రిప్ట్ కుదిరింది. ఇప్పుడు నేను చేస్తున్న ప్రతీ సినిమా ఇష్టపడే చేస్తున్నా' అన్నారు. జీవితంలో ఏదైనా సాధించాలంటే పోరాడాలనే స్ఫూర్తిని అందించే చిత్రమిదని..ఇందులో రణబాలి, జయమ్మ పాత్రలను తీర్చిదిద్దిన విధానం ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటున్నదని కథానాయిక రష్మిక మందన్న పేర్కొన్నది.బాక్సాఫీస్ వద్ద ఈ సినిమా భారీ వసూళ్లు సాధిస్తుందనే నమ్మకం ఉందని, ఫ్యామిలీ ఆడియెన్స్ మంచి ఆదరణ కనబరుస్తున్నారని నిర్మాత రవిశంకర్ అన్నారు. ఏపీ, తెలంగాణలోని అన్ని ఏరియాల నుంచి అద్భుతమైన స్పందన లభిస్తున్నదని, విజయ్ దేవరకొండ కెరీర్‌లో భారీ హిట్‌గా నిలుస్తుందని నిర్మాత నవీన్ యెర్నేని చెప్పారు. సినిమా



తీసిన మంచి ఉద్దేశ్యాన్ని అర్థం చేసుకొని ఆదరిస్తున్న ప్రేక్షకులకు దర్శకుడు రాహుల్ సంకృత్యాన్ కృతజ్ఞతలు తెలిపారు.

సినిమాల విషయంలో సెన్సార్ బోర్డు వివక్ష



దర్శకనిర్మాత ఆర్.నారాయణ మూర్తి. శుక్రవారం హైదరాబాద్‌లో నిర్వహించిన 'కామ్రేడ్ కల్యాణ్' బ్లాక్‌బస్టర్ సక్సెస్‌మీట్‌కి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఈ సినిమా విషయంలో సెన్సార్ ప్రవర్తించిన తీరుపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.బస్తర్, కశ్మీర్ ఫైల్స్ వంటి చిత్రాలు కేంద్ర ప్రభుత్వానికి అనుకూలం కాబట్టి ఎలాంటి అడ్డంకులు లేకుండా విడుదలకు అనుమతినిచ్చారన్నారు. 'కామ్రేడ్ కల్యాణ్' చిత్రం ప్రభుత్వానికి, పోలీసులకు వ్యతిరేకం కాదని, సినిమాలో ఆలివ్ గ్రీన్ దుస్తులు ధరిస్తే కట్స్ చెబుతారా? అలా అయితే మిలటరీకి కూడా అభ్యంతరం చెప్పాలి కదా? అని నారాయణమూర్తి సెన్సార్ వారిని ప్రశ్నించారు. నక్సలైట్లు ఈ దేశ పౌరులు.. భూమిపుత్రులని ఆయన గుర్తు చేశారు. 'సినిమా మాధ్యమం సమాజంలో చైతన్యం తీసుకురావడానికి తన వంతు కృషి చేస్తున్నది.జాతీయ సమైక్యతను చాటిచెప్పే ఎన్నో గొప్ప చిత్రాలొచ్చాయి. 'బస్తర్' 'కశ్మీర్ ఫైల్స్' వంటి చిత్రాలను ఎలా సెన్సార్ చేశారో.. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉండే సినిమాలను కూడా అదే తీరుగా సెన్సార్ చేయాలి. సినిమాల పట్ల వివక్ష తగదు. పౌరుల తాలూకు భావప్రకటన, రాజ్యాంగ స్ఫూర్తిని గౌరవించాలని సెన్సార్ వారిని కోరుతున్నా' అని నారాయణ మూర్తి అన్నారు. శ్రీవిష్ణు కథానాయకుడిగా నటించిన 'కామ్రేడ్ కల్యాణ్' చిత్రానికి జానకిరామ్ మారెళ్ల దర్శకత్వం వహించారు.

బాలీవుడ్‌లో మరో బంపరాఫర్



దక్షిణాది యువతరంలో మంచి క్రేజ్ సంపాదించుకున్న అచ్చ తెలుగందం శ్రీలీల ఇప్పుడు హిందీలో కూడా వరుస అవకాశాలను అందిపుచ్చుకుంటున్నది. ప్రస్తుతం కార్తీక్ ఆర్యన్‌తో కలిసి అనురాగ్‌బసు దర్శకత్వంలో ఓ రొమాంటిక్ మ్యూజికల్ డ్రామాలో శ్రీలీల నటిస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ భామ హిందీలో మరో బంపరాఫర్‌ను దక్కించుకుంది.సిద్ధార్థ్ గుప్తా ప్రధాన పాత్రలో రొమాంటిక్ థ్రిల్లర్ చిత్రం తెరకెక్కుతున్నది. దీనికి ఉమేశ్ బిష్ట్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమాలో జాన్వీకపూర్, శ్రీలీల కథానాయికలుగా నటిస్తున్నారు. ఈ సినిమా తొలి షెడ్యూల్ శుక్రవారం ఉత్తరాఖండ్‌లోని నైనిటాల్‌లో ప్రారంభమైంది. ముక్కోణపు ప్రేమకథా చిత్రమిదని సమాచారం. బాలాజీ మోషన్ పిక్చర్స్ పతాకంపై ఏక్తా కపూర్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. బాలీవుడ్‌లో తొలి చిత్రం రిలీజ్ కాకముందే మరో భారీ ఆఫర్‌తో శ్రీలీల అందరి దృష్టిని ఆకర్షిస్తున్నది.

సందీప్ కిషన్ ఫాంటసీ విశ్వం..

నాగలోకం, వానర లోకంతో విజువల్ వండర్!

టాలీవుడ్ యంగ్ అండ్ ఎనర్జిటిక్ హీరో సందీప్ కిషన్ వరుస వైవిధ్యమైన కథలతో ప్రేక్షకులను అలరిస్తున్నారు. ఈ క్రమంలోనే ఆయన హీరోగా, సైనింగ్ పిక్చర్స్ బ్యానర్‌పై నిర్మాతలు మహిధర్ రెడ్డి, రాజశేఖర్ అన్నభీమోజు నిర్మిస్తున్న భారీ చిత్రం 'కరికాల' గురువారం నాడు హైదరాబాద్‌లో పూజా కార్యక్రమాలతో అత్యంత ఘనంగా ప్రారంభమైంది. యుగంధర్ ముని దర్శకత్వంలో రూపుదిద్దుకుంటున్న ఈ చిత్రాన్ని రెండు భాగాలుగా ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు. ఈ ప్రారంభోత్సవంలో టాలీవుడ్ హీరో ఆది సాయి కుమార్ గౌరవ దర్శకత్వం వహించగా, నిర్మాత రాజశేఖర్ తల్లి సత్యవతి కెమెరా స్విచ్ ఆన్ చేశారు. మహిధర్ రెడ్డి తల్లి పద్మారెడ్డి క్లాప్ కొట్టి ముహూర్తపు సన్నివేశాన్ని ప్రారంభించారు. నిర్మాత రాజశేఖర్ తండ్రి వీరభద్రాచారి చిత్రబృందానికి స్క్రిప్ట్‌ను అందించారు. ఈ గ్రాండ్ ఈవెంట్‌లో కథానాయికలు కేథరిన్ థ్రెసా, గాయత్రి భరద్వాజ్, సాక్షి మడోల్కర్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా హీరో సందీప్ కిషన్ మాట్లాడుతూ.. తన మిత్రుడు ఆది సాయి కుమార్ వల్లే ఈ చిత్ర దర్శకుడు, నిర్మాతలు పరిచయమయ్యారని తెలిపారు. దర్శకుడు యుగంధర్ రెండు భాగాలుగా ఈ కథను చెప్పినప్పుడు ఒక్క నిమిషం కూడా బోర్ అనిపించలేదు. ఆరేడు నెలలుగా దర్శకుడు ప్రీ ప్రొడక్షన్ పనుల్లో రాత్రింబవళ్లు శ్రమిస్తున్నారు. ఇలాంటి ప్యాషన్ ఉన్న దర్శక, నిర్మాతలు దొరకడం నా అదృష్టం. 'కరికాల' నా కెరీర్‌లోనే బెస్ట్ మూవీగా నిలుస్తుందనే నమ్మకం ఉంది. శ్రీచరణ్ పాకాల అద్భుతమైన ఆల్బమ్‌ను సిద్ధం చేస్తున్నారు" అని విశ్వాసం వ్యక్తం చేశారు. దర్శకుడు యుగంధర్ ముని మాట్లాడుతూ ఈ సినిమా ప్రపంచాన్ని వివరించారు. ఈ చిత్రం ఒక అందమైన చంద మామ కథలా ఉంటుందని, ప్రేక్షకులను పూర్తిగా ఒక మాయా లోకంలోకి తీసుకెళ్తుందనడంలో సందేహం లేదన్నారు. కథలో



భాగంగా ప్రత్యేకమైన ఊహా ప్రపంచం, నాగలోకం, వానర లోకం వంటి విభాగాలను ఎంతో గ్రాండియర్‌గా సృష్టించబోతున్నట్లు వెల్లడించారు. వచ్చే వారం నుంచే ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది. ఒకే ఏడాదిలోనే కొన్ని నెలల వ్యవధిలో రెండు భాగాలను విడుదల చేసేలా మేకర్స్ పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తున్నారు. అద్భుతమైన సాంకేతిక, సరికొత్త ఫాంటసీ ప్రపంచంతో రాబోతున్న 'కరికాల' బాక్సాఫీస్ వద్ద ఎలాంటి సంచలనాలు సృష్టిస్తుందో చూడాలి.

మూగవాడి ప్రేమకథ 'ఇట్లు అర్జున'



'ఈ సినిమా కాన్సెప్ట్ నచ్చడంతో గ్లింప్స్‌కి వాయిస్ ఓవర్ ఇచ్చాను. కొత్త టాలెంట్ అంటే నాకు చాలా ఇష్టం. అలాంటివారిని ఎప్పుడూ ప్రోత్సహిస్తుంటాను. ఇప్పటికే మా అన్నపూర్ణ సంస్థలో చాలా మంది కొత్తవారిని పరిచయం చేశాం. ఈ సినిమా చూశాను. బాగా నచ్చింది. అందుకే సమర్పకుడిగా వ్యవహరించడానికి ముందుకొచ్చాను.ఈ సినిమాలో భాగం కావడం గర్వంగా ఉంది' అన్నారు అగ్ర నటుడు అక్కినేని నాగార్జున. అనీష్ హీరోగా మహేష్ ఉప్పల దర్శకత్వంలో వెంకీ కుడుముల నిర్మిస్తున్న 'ఇట్లు అర్జున' చిత్రం ఈ నెల 30న ప్రేక్షకుల ముందుకురానుంది. నాగార్జున సమర్పణలో ఈ సినిమా విడుదలకానుంది. ఈ సందర్భంగా శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో నాగార్జున మాట్లాడుతూ పైవిధంగా స్పందించారు.తొలి సినిమాతోనే హీరో అనీష్ మూగవాడి పాత్రను చేస్తూ ప్రయోగానికి సిద్ధమయ్యారని, అద్భుతమైన స్క్రీన్‌ప్లేతో ఈ సినిమాను తెరకెక్కించారని నాగార్జున ప్రశంసించారు. హృద్యమైన ప్రేమకథ ఇదని, కథలోని మలుపులు ఉత్కంఠను పంచుతాయని నిర్మాత వెంకీ కుడుముల తెలిపారు. దర్శకుడిగా తన తొలి చిత్రం నాగార్జునగారి సమర్పణలో విడుదల కావడం అదృష్టంగా భావిస్తున్నానని దర్శకుడు మహేష్ అన్నారు.

'ఆదర్శ కుటుంబం' ఇప్పట్లో రాదా?



టాలీవుడ్ మోస్ట్ లవబుల్ సీనియర్ స్టార్ హీరో వెంకీ మామ హీరోగా శ్రీనిధి శెట్టి హీరోయిన్‌గా స్టార్ దర్శకుడు త్రివిక్రమ్ తెరకెక్కిస్తున్న సినిమా 'ఆదర్శ కుటుంబం' కోసం అందరికీ తెలిసిందే. అయితే ఈ సినిమా ఎప్పుడో వేసవిలోనే విడుదల కావాల్సి ఉంది కానీ ఆలస్యం అయ్యింది.రీసెంట్ గానే మళ్ళీ రెండు డేట్స్ మార్చుకుంది. ఇప్పుడు ఎప్పుడు విడుదల అవుతుంది అనేది కూడా ప్రశ్నార్థకంగా నిలిచినట్టు సినీ వర్గాలు చెబుతున్నాయి. ఈ అక్టోబర్ చివరికి అయినా రావచ్చని చాలామంది అనుకున్నారు కానీ సినిమాకి ఇంకా పెండింగ్ వర్క్ చాలానే ఉన్నాయట.దీనితో ఆదర్శ కుటుంబం ఇప్పట్లో రాదు అని తెలుస్తుంది. ఇక మరిన్ని రూమర్స్ అయితే ఏకంగా ఈ ఏడాదిలోనే ఉండదేమో అన్నట్టు కూడా వినిపిస్తున్నాయి. సో వీటిపై మరింత క్లారిటీ రావాల్సి ఉంది. ఇక ఈ చిత్రానికి థమన్ సంగీతం అందిస్తున్నాడు. అలాగే హారికా హాసిని వారు నిర్మాణం వహిస్తున్న సంగతి తెలిసిందే.

మరో డైరెక్టర్‌తో విజయ్ దేవరకొండ మూవీ..

ఈసారి యూనిక్ కాన్సెప్ట్..?

విజయ్ దేవరకొండ కెరీర్‌లోనే అత్యంత భారీ బడ్జెట్ చిత్రంగా తెరకెక్కిన 'రణబాలి' బాక్సాఫీస్ దగ్గర విడుదలై మిశ్రమ స్పందనను సొంతం చేసుకుంది. అయినప్పటికీ బాక్సాఫీస్ వద్ద డీసెంట్ ఓపెనింగ్స్ రాబట్టిన సందర్భంగా, చిత్ర యూనిట్ మీడియాతో ముచ్చటించింది. ఈ సమావేశంలో విజయ్ తన నెక్ట్స్ సినిమాలకు సంబంధించిన బిగ్ అప్‌డేట్స్ పంచుకున్నాడు.ప్రముఖ దర్శకుడు విక్రమ్ కుమార్ చెప్పిన ఒక యూనిక్ స్క్రిప్ట్ తనకు ఎంతగానో నచ్చిందని, ఆయనతో త్వరలోనే కొత్త సినిమా చేయబోతున్నట్లు విజయ్ ప్రకటించాడు. ఈ సినిమాతో పాటు రవి కిరణ్ కోలా దర్శకత్వంలో తెరకెక్కనున్న 'రౌడీ జనార్దన', అలాగే 'హాయ్ నాన్న' ఫేమ్ శౌర్యువ్ డైరెక్షన్‌లో మరో ప్రాజెక్ట్ లైన్‌లో ఉన్నట్లు ఆయన వెల్లడించాడు.

